# ప్రజాక్షేత్రం

PRAJA KSHETRAM

prajakshetram.in



అతి కొద్ది కాలంలోనే ఆదరణ పొందిన 'ప్రజాక్షేత్రం'
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని మండలాల వారిగా
నియోజకవర్గాల వారిగా, జిల్లాల వారిగా

రిపోర్టర్లు కావలెను

అనుభవం గలవారికి ప్రాధాన్యం ఇవ్వబడును

ప్రజాక్షేత్రం

కాల్ : 9177920459



సంపుటి - 01 | సంచిక - 206 | హైదరాబాద్ | శనివారం | 09- 11 -2024 | పేజీలు - 6 | వెల.4/-


# ఇక యాదాద్రి కాదు..
# యాదగిరి గుట్టనే

- టిటిడి తరహాలో యాదగిరిగుట్ట బోర్డు
- అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ
- స్వామిని దర్శించుకున్న సిఎం రేవంత్ రెడ్డి



**యాదగిరిగుట్ట,నవంబర్8(ప్రజాక్షేత్రం:**

ఇకపై అన్ని రికార్డుల్లో యాదాద్రి బదులు యాదగిరిగుట్టగా వ్యవహారం లోకి తీసుకురావాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. తిరుమల తిరుపతి దేవస్థానం తరహాలోనే యాదగిరిగుట్ట టెంపుల్ బోర్డు ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. తన పుట్టిన రోజును పురస్కరించుకుని యాదాద్రి జిల్లా పర్యటనలో భాగంగా యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అధికారులు మర్యాదలతో స్వాగతించారు. పూర్ణకుంభ స్వాగతంతో అర్చకులు స్వాగతించారు. అనంతరం స్వామి పూజలో పాల్గొన్నారు. అనంతరం స్వామి తీర్థప్రసాదాలు అందించి, వేదాశీర్వచనం చేశారు. తరవాత ఆలయ అభివృద్ధిపై నిర్వహించిన సమీక్షలో సీఎం పలు అంశాలపై నిర్ణయం తీసుకున్నారు. టెంపుల్ బోర్డు ఏర్పాటు చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలు, విధివిధానాలు రూపొందించాలని ఆదేశించారు. యాదగిరిగుట్ట బోర్డుకు తితిదే స్థాయిలో ప్రాధాన్యత ఉండేలా అధ్యయనం చేసి టెంపుల్ బోర్డును ఏర్పాటు చేయాలన్నారు. గోశాలలో గోసంరక్షణకు ప్రత్యేక పాలసీ తీసుకురావాలని అధికారులకు సూచించారు. గోసంరక్షణకు అవసరమైతే టెక్నాలజీని ఉపయోగించుకోవాలని సూచించారు. కొండపై నిద్ర చేసి మొక్కులు తీర్చుకునేందుకు వీలుగా చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు. విమాన గోపురానికి బంగారు తాపడం పనులను వేగవంతం చేయాలన్నారు. బ్రహ్మోత్సవాల నాటికి బంగారు తాపడం పనులు పూర్తి చేయాలన్నారు. ఆలయ అభివృద్ధికి సంబంధించి పెండింగ్‌లో ఉన్న భూసేకరణ పనులను పూర్తి చేయాలని చెప్పారు. అందుకు అవసరమైన నిధులను మంజూరు చేయాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. ఆలయానికి సంబంధించి పెండింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేయాల్సిందేనని అధికారులకు తేల్చి చెప్పారు. మరో వారం రోజుల్లో పూర్తి వివరాలు, ప్రతిపాదనలతో రావాలని ఆదేశించారు. పెండింగ్ పనులు,

మిగతా 2లో..

## ములాకత్ రాజకీయాలతో
# రేవంత్ బిజీ

- కేటీఆర్‌తో రేవంత్ కాంప్రమైజ్ : బండి సంజయ్



**హైదరాబాద్, నవంబర్ 8 ప్రజాక్షేత్రం:**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై కేంద్ర మంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కేటీఆర్, రేవంత్ కాంప్రమైజ్ అయ్యారని.. అందుకే మొన్నటి జన్వాడా కేసును గాలికి వదిలేశారంటూ విమర్శలు గుప్పించారు. శుక్రవారం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో బండి సంజయ్ మాట్లాడుతూ.. రేవంత్‌తో కేటీఆర్ ములాకత్ రాజకీయాలు నడిపిస్తున్నారని.. తెలంగాణలో యాక్టివ్ సీఎం కేటీఆర్ అంటూ సెన్సేషనల్ కామెంట్స్ చేశారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ ఒక్కటై బీజేపీని మీడియాలో లేకుండా చూస్తున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ పార్టీలో ఆ పార్టీ గురించి ఆలోచించే వారెవరూ లేరన్నారు. కాంగ్రెస్‌ను గద్దె దింపే దమ్ము బీఆర్ఎస్‌కు లేదని అన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఉంటారో పోతారో అనే భయం కేటీఆర్‌కు ఉందన్నారు. ప్రజా సమస్యల మీద కేసీఆర్ స్పందించడం లేదని.. కేటీఆర్ బామ్మర్ది అరెస్ట్ అయితే అధికారులకు ఫోన్ చేస్తారా అంటూ మండిపడ్డారు. కేటీఆర్ బామ్మర్ది మీద కేసు

మిగతా 2లో...

# మోకాలికి దెబ్బ తగిలితే..

- బోడి గుండకు కుట్లు వేసినట్లు గుంపు మేస్త్రీ పాలన
- నీ మూసీ దాహానికి అత్తాపూర్ ఆగం..ఆగం
- గోల్నాక గొల్లుమంది.. దిలుసుఖ్‌నగర్ ఢీలా పడ్డది
- ఎక్స్ వేదికగా రేవంత్‌పై కేటీఆర్ ధ్వజం



**అమరావతి, నవంబర్ 8 (ఆర్ఎన్ఎ) :**

హైదరాబాద్: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మూసీ యాత్రపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. మోకాలికి దెబ్బ తగిలితే బోడి గుండుకు కుట్లు వేసినట్టు గుంపు మేస్త్రీ పాలన తీరు ఉందని విమర్శించారు. హైదరాబాద్‌లో మూసీ బాధితులు ఉంటే.. నల్లగొండలో మూసీ పరివాహక ప్రాంత రైతులను కలవడంలో రేవంత్ రెడ్డి ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. కూల్చిన ఇండ్లెక్కడ, కాలిన కడుపులెక్కడ, నువ్ తిరుగుతున్న ప్రాంతం ఎక్కడ అంటూ ఆగ్రహం వ్యక్తం

మిగతా 2లో...

## సీఎం రేవంత్‌కు ప్రధాని మోదీ శుభాకాంక్షలు



**హైదరాబాద్, నవంబర్ 8 ప్రజాక్షేత్రం:**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రధాని మోదీ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఆయనకు ఆయురారోగ్యాలు కలగాలని ప్రార్థిస్తున్నట్లు ఎక్స్ వేదికగా వెల్లడించారు. ప్రధాని మోదీ పోస్టుకు సీఎం రేవంత్ స్పందించారు. మీ విషెస్‌కు

మిగతా 2లో..

## జస్టిస్ చంద్రచూడ్‌కు
# ఘనంగా వీడ్కోలు

- 10న పదవీవిరమణ చేయనున్న చీఫ్ జస్టిస్

2 లో



# కెటిఆర్‌కు మతి భ్రమించింది

- అందుకే ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడుతున్నాడు
- మరోమారు మండిపడ్డ మంత్రి పొంగులేటి



**ఖమ్మం,నవంబర్8(ప్రజాక్షేత్రం:**

పచ్చకామెర్లు వచ్చినోడికి లోకమంతా పచ్చగా కనిపించినట్లు.. కేటీఆర్ మతి భ్రమించి మాట్లాడుతున్నాడని.. బాధ్యతాయుతమైన

మిగతా 2లో...

## ఎమ్మెల్యేల అనర్హతపై
# హైకోర్టులో విచారణ

- విచారణ 11కు వాయిదా వేసిన కోర్టు




2 లో

# కాంగ్రెస్‌ను దేశం పూర్తిగా తిరస్కరించింది

- మహా ప్రచారంలో ప్రధాని మోడీ



2 లో

# తెలంగాణలో బిసి కులగణన

- నేటి నుంచ ఇంటింటి సర్వే

**హైదరాబాద్,నవంబర్8(ప్రజాక్షేత్రం:**

తెలంగాణ అసెంబ్లీలో బీసీ కులగణన 9వ తేదీ నుంచి ప్రారంభం కానుంది. నేటినుంచి ఇంటింటి సర్వే ద్వారా వివరాలు సేకరిస్తారు. దీనిపై మాట్లాడిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం.. కుల గణన చేస్తున్నామని చెప్పారు. ప్రతి

మిగతా 2లో..



## సీఎం రేవంత్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు
# తెలిపిన ఎమ్మెల్యే హరీశ్‌రావు

- కనీసం ఒక్కరోజైనా నిర్బంధాలు లేకుండా పాలించాలని వేడుకోలు



**హైదరాబాద్, నవంబర్ 8 ప్రజాక్షేత్రం:**

సీఎం రేవంత్ రెడ్డి జన్మదినోత్సవం సందర్భంగా శుక్రవారం సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కనీసం మీరు పుట్టిన ఈ ఒక్క రోజైనా నిర్బంధాలు, అక్రమ అరెస్టులు లేకుండా పాలన కొనసాగించాలని కోరుకుంటున్నానని చెప్పారు. సీఎం ముఖ్యమంత్రి మూసీ పాదయాత్ర సందర్భంగా ఉమ్మడి నల్లగొండ జిల్లాలో అక్రమ అరెస్టులు, నిర్బంధాలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. మాజీ ఎమ్మెల్యేలు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, చిరుమర్తి లింగయ్య, భూపాల్ రెడ్డి సహా ఇతర బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలను హౌస్ అరెస్టులు చేసినంత మాత్రాన సీఎం

మిగతా 2లో..


ప్రజాక్షేత్రం
PRAJA KSHETRAM
శనివారం 09 నవంబర్ 2024

# మళ్లీ ప్రజల్లోకి బీజేపీ.. ఈసారి భారీ వ్యూహరచన..!

## - రాష్ట్ర ప్రభుత్వంపై పోరుకు బీజేపీ సిద్ధమవుతోంది...

హైదరాబాద్ నవంబర్ 08 (ప్రజాక్షేత్రం):

రాష్ట్ర ప్రభుత్వంపై పోరుకు బీజేపీ సిద్ధమవుతోంది. కాంగ్రెస్‌ను టార్గెట్ చేస్తూ బలోపేతం కావాలని కమలం పార్టీ ఫిక్స్ అయింది. హస్తం పార్టీని ఇరుకున పెట్టాలని తీసుకున్న నిర్ణయాన్ని అమలుచేసేందుకు కాషాయ పార్టీ సిద్ధమవుతోంది. ప్రభుత్వ వ్యతిరేక అంశాలన్నింటినీ ప్రజలకు వివరించాలని ఇప్పటికే డిసైడ్ అయింది. త్వరలోనే అసెంబ్లీ సెగ్మెంట్ల వారీగా పాదయాత్రలు చేస్తూ చెప్పాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి వచ్చే నెల డిసెంబర్ 7 నాటికి సంవత్సరం పూర్తవుతుంది. ఈ ఏడాది కాలంలో రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించాలని కమలం పార్టీ వ్యూహ రచన చేసుకుంది. డిసెంబర్ లో పాదయాత్రలు చేపట్టి ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, ఇతర హామీలు, ప్రజలకు చేసిన మోసాలను వివరించాలని నిర్ణయం తీసుకుంది. ఒక్క తెలంగాణలోనే కాకుండా దేశంలోని కాంగ్రెస్ పాలిత ప్రాంతాల్లో బీజేపీ యాక్షన్ మోడ్ లోకి వెళ్లాలని జాతీయ నాయకత్వం డిసైడ్ అయింది. 'ఎండ్ లెస్ టేల్ ఆఫ్ బ్రోకెన్ ప్రామిసెస్' పేరిట ప్రజల్లోకి తీసుకెళ్లాలని భావిస్తోంది. అందులో భాగంగా తెలంగాణలో సైతం కాంగ్రెస్ ను దెబ్బకొట్టేందుకు భారీ వ్యూహ రచనను సిద్ధం చేసుకుంది. గులాబీ పార్టీని కాదని హస్తం పార్టీని నమ్మి ఓట్లేస్తే ప్రజలకు వారు చేసిందేంటని నిలదీయనున్నారు. బీఆర్ఎస్ వ్యవహరించిన తీరునే కాంగ్రెస్ కూడా అమలుచేస్తోందని చెప్పనున్నారు. సీఎంగా ప్రమాణ స్వీకారం సందర్భంగా రేవంత్ సామాన్యుల సంక్షేమం ఇచ్చిన హామీలు ఒకవైపు, అధికారంలోకి వచ్చాక సీఎంను వ్యతిరేకించిన తీరు ఒకవైపు ప్రదర్శించేలా ఏర్పాటు చేయనున్నారు. ఉద్యోగాలిస్తామని నిరుద్యోగ యువతను మోసం చేసిన కేసీఆర్ ను కాదని రేవంత్ కు ఓటేస్తే ఆయన మాత్రం ఏం చేశారని ప్రశ్నించనున్నారు. ఆరు గ్యారెంటీల్లో మహాలక్ష్మి స్కీమ్ లో భాగంగా మహిళలకు ఉచిత బస్సు మినహా ఏ పథకం అమలు కావడంలేదనే విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని బీజేపీ చూస్తోంది. అలాగే గిగ్ అండ్ ప్లాట్ ఫాం వర్కర్లు, సామాన్యులు, రైతులు, ఎస్సీ, ఎస్టీల సంక్షేమం, యువత వంటి రంగాల వారీగా విశ్లేషణాత్మకంగా ప్రజలకు వివరించేందుకు సిద్ధమవుతోంది. గతంలో సీఎం ఇంటి ఎదుట బీఈడీ అభ్యర్థులు మోకాళ్లపై కూర్చుని నిరసన తెలిపడం, రేవంత్ శవయాత్ర చేసిన తీరును ప్రజలకు ప్రదర్శించాలని చూస్తున్నారు. అతి తక్కువ కాలంలో ప్రజాదరణ కోల్పోయిన పార్టీ, నమ్మకం, విశ్వాసం కోల్పోయిన వ్యక్తి రేవంత్ అని నిరూపించాలని ప్లాన్ చేసుకున్నారు. పార్టీ కోర్ కమిటీలో ప్రధానంగా మూడు కీలక నిర్ణయాలు బీజేపీ తీసుకుంది. శనివారం



ధాన్యం కొనుగులు కేంద్రాలను సందర్శించనుంది. దీనికి కేంద్ర మంత్రి, పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డితో పాటు, బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేల బృందాలు వెళ్లనున్నాయి. యాదాద్రి భువనగిరి జిల్లా పోచంపల్లి మండల కేంద్రంతో పాటు రేవన్నపల్లి గ్రామాల్లో కిషన్ రెడ్డి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించనున్నారు. ఇదిలా ఉండగా మూసీ పరివాహక ప్రాంత ప్రజల ఇండ్లలో బీజేపీ నేతలు నిద్ర చేయనున్నారు. ఒక రోజు రాత్రి అక్కడే బస చేయడం, భోజనం, మరుసటి రోజు ఉదయం బ్రేక్ ఫాస్ట్ చేసేలా నిర్ణయం తీసుకున్నారు. కాగా మూడోది కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి డిసెంబర్ నాటికి ఏడాది పూర్తవుతున్న సందర్భంగా అసెంబ్లీల వారీగా పాదయాత్రలు, సభలు నిర్వహించి నిరసనలు చేపట్టి ప్రజలకు వివరించాలని పార్టీ ప్లాన్ చేస్తోంది. ఇదిలా ఉండగా బీజేపీ డిసెంబర్‌లో పాదయాత్రలు, సభలు నిర్వహించాలని చూస్తోంది. అయితే ఈ పాదయాత్రలను పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి చేస్తారా? లేక సెగ్మెంట్ల వారీగా ముఖ్య నేతలతో చేయిస్తారా? అనే అంశంపై స్పష్టత రావాల్సి ఉంది. పాదయాత్రలతో పాటు నియోజకవర్గాల్లో సభలు సైతం నిర్వహించాలని కమలం పార్టీ ప్లాన్ చేస్తోంది. తద్వారా కాంగ్రెస్ ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి భవిష్యత్‌లో జరగబోయే ఎన్నికల్లో బీజేపీ వైపు ఆకర్షితులయ్యేలా వ్యూహరచన చేస్తోంది. మరి బీజేపీ తీసుకున్న నిర్ణయాలు ఎంతమేరకు సక్సెస్ అవుతాయనేది చూడాలి.

## ఇక యాదాద్రి కాదు.. యాదగిరి గుట్టనే

మెదటిపేజీ తరువాయి

ఇతర అంశాలపై పూర్తిస్థాయి నివేదిక అందించాలన్నారు. మొత్తంగా యాదగిరిగుట్ట ఆలయ అభివృద్ధిపై సీఎం రేవంత్‌రెడ్డి కీలక నిర్ణయాలు తీసుకున్నారు. అనంతరం మీడియాతో సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. యాదగిరిగుట్ట టెంపుల్ బోర్డు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని అధికారులకు స్పష్టం చేశారు. బ్రహ్మోత్సవాల నాటికి బంగారు తాపడం పనులు పూర్తి చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఆలయ అభివృద్ధికి సంబంధించి పెండింగ్‌లో ఉన్న భూసేకరణను పూర్తి చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. ఇందుకు అవసరమైన నిధులను వెంటనే మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు. ఆలయానికి సంబంధించి పెండింగ్ పనులు పూర్తి చేయాల్సిందేనని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. మరో వారం రోజుల్లో పూర్తి వివరాలు, ప్రపోజల్స్‌తో రావాలని అదేశించారు. ఆలయానికి సంబంధించి అసంపూర్తిగా ఉన్న పనులను పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. పెండింగ్ పనులు, ఇతర అంశాలపై పూర్తిస్థాయి రిపోర్ట్ అందించాలని అన్నారు. ఇకనుంచి యాదాద్రి బదులుగా అన్ని రికార్డుల్లో యాదగిరిగుట్టగా వ్యవహారికంలోకి తీసుకురావాలని అధికారులను సీఎం రేవంత్‌రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు. అంతకుముందు యాదాద్రి పుణ్యక్షేత్రాన్ని రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సందర్శించారు. శ్రీ లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకుముందు ఆలయ ఈవో భాస్కరరావు మంత్రులకు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.తన పుట్టినరోజు సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి నేడు యాదాద్రికి రానున్నారు. ఈ నేపథ్యంలో ఆయనకు స్వాగతం పలికేందుకు ముందస్తుగా మంత్రులు అక్కడికి చేరుకున్నారు. సీఎం పర్యటన ఏర్పాట్లను వారు పరిశీలించారు.

## తెలంగాణలో బిసి కులగణన

మెదటిపేజీ తరువాయి

ఇంటిని, కులాన్ని సర్వే చేసి.. ప్రజల ఆర్థిక స్థితి గతులు తెలుసుకుంటామని అన్నారు. సర్వేలో అన్ని వివరాలు పొందు పరుస్తామని.. సర్వ రోగ నివారిణిలా సర్వే ఉంటుందని పేర్కొన్నారు. దేశంలోని సంపద, రాజ్యాధికారం జనాభా దామాషా ప్రకారం దక్కాలని కాంగ్రెస్ పార్టీ భావిస్తోంది. అందుకోసమే ఎన్నికల్లో హామీ ఇచ్చి అధికారంలోకి రాగానే కుల గణన చేస్తామని చెప్పాం. రాష్ట్రవ్యాప్తంగా కులగణనతో పాటు సోషల్, ఎకానమిక్, ఎడ్యుకేషన్, పొలిటికల్, ఎంఎలాయిమెంట్ అంశాలపై సర్వే చేస్తాం. రాష్ట్రంలో ఉన్న ప్రతి ఇంటిని, అన్ని కులాలు, ఆర్థిక స్థితిగతలపై సర్వే నిర్వహిస్తాం. ఈ సర్వే ద్వారా సంపదను అన్ని వర్గాలకు జనాభా దమాషా ప్రకారం ఎలా పంచాలన్న దానిపై ప్రణాళికలు తయారు చేస్తాం. సామాజిక ఆర్థిక రాజకీయ మార్పునకు పునాదిగా తెలంగాణ మారబోతుందని భట్టి తెలిపారు.

## ఎమ్మెల్యేల అనర్హతపై హైకోర్టులో విచారణ

హైదరాబాద్,నవంబర్8(ప్రజాక్షేత్రం:

తెలంగాణలో పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల అనర్హతకు సంబంధించిన కేసులో హైకోర్టులో శుక్రవారం విచారణ జరిగింది. అనంతరం కేసు విచారణను 11వ తేదీకి వాయిదా వేవారు. అసెంబ్లీ కార్యదర్శి దాఖలు చేసిన అప్పీల్‌పై సీజే ధర్మాసనం విచారణ చేపట్టింది. భారాస తరఫున సీనియర్ న్యాయవాది మోహన్‌రావు వాదనలు వినిపించారు. సింగిల్ జడ్జి తీర్పుపై అప్పీల్ చేసే అర్హత అసెంబ్లీ కార్యదర్శికి లేదన్నారు. అసెంబ్లీ కార్యదర్శి దాఖలు చేసిన అప్పీల్‌కు విచారణ అర్హత లేదన్నారు. అనర్హత పిటిషన్లపై స్పీకర్ సకాలంలో నిర్ణయం తీసుకోవాల్సి ఉందన్నారు. ఈ మేరకు పలు కోర్టుల తీర్పులను మోహన్‌రావు చదివి వినిపించారు. వాదనలు విన్న ధర్మాసనం తదుపరి విచారణను 11వ తేదీకి వాయిదా వేసింది

## కాంగ్రెస్‌ను దేశం పూర్తిగా తిరస్కరించింది

నాసిక్,నవంబర్8(ప్రజాక్షేత్రం:

కాంగ్రెస్ పార్టీని యావత్ దేశం పూర్తిగా తిరస్కరించిందని ప్రధాని మోడీ మరోమారు ఘాటుగా విమర్శించారు. అందుకు ఆ పార్టీ చర్యలే కారణమని మోడీ అన్నారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల వేళ కాంగ్రెస్ పార్టీపై ప్రధాని నరేంద్ర మోదీ తీవ్రస్థాయిలో విరుచు కు పడ్డారు. ఆ పార్టీ ఇప్పుడు ఆల్ ఇండియా కాంగ్రెస్ కాదన్న మోదీ.. పరాన్నజీవి పార్టీగా మారిందని ఎద్దేవా చేశారు. ఊత కర్రల సాయంతోనే మనుగడ సాగిస్తోందని విమర్శించారు. శుక్రవారం నాసిక్‌లో నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో ప్రధాని ప్రసంగించారు. మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, బిహార్, ఝార్ఖండ్.. ఇలా ఏ రాష్ట్రంలో చూసినా కాంగ్రెస్ పార్టీ ఇతర పార్టీలపై ఆధారపడే పోటీచేసే పరిస్థితి ఉందన్నారు. కాంగ్రెస్, దాని మిత్ర పక్షాలు ఉన్న చోట కుంభ కోణాలేనంటూ విరుచుకుపడ్డారు. ఈ పార్టీలేవీ రాజ్యాంగం, కోర్టులు, ప్రజల మనోభావాలను సైతం పట్టించుకోవన్నారు. కేవలం షో చేయడానికే కాంగ్రెస్ నేతలు రాజ్యాంగం పుస్తకాన్ని జేబుల్లో పెట్టుకొని తిరుగుతుంటారని ఎద్దేవా చేశారు. తన నాయకత్వంలో ఏర్పాటైన ఎన్డీయే ప్రభుత్వ హయాంలో 25 కోట్ల మంది ప్రజలకు పేదరికం నుంచి విముక్తి కల్పించామన్నారు. కశ్మీర్‌లో ఆర్టికల్ 370 రద్దు చేశామన్న మోదీ.. తద్వారా 'ఒకే దేశం-ఒకే రాజ్యాంగం' స్ఫూర్తి వాస్తవిక రూపం దాల్చిందని తెలిపారు.

## సీఎం రేవంత్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే హరీశ్‌రావు

మెదటిపేజీ తరువాయి

పాదయాత్రకు ప్రజల మద్దతు లభించదని విమర్శించారు. ముఖ్యమంత్రి మూసీ పాదయాత్ర హంతకుడే సంతాప సభ పెట్టినట్లు ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మూసీ మురికి కూపంగా మారడానికి 50 ఏండ్ల కాంగ్రెస్ పాలన కారణం కదా అని ప్రశ్నించారు. పాదయాత్ర కాదు, పాప పరిహారయాత్ర చేసినా మీ కాంగ్రెస్ పార్టీ పాపం పోదన్నారు. . పేదల గూడు కూల్చింది ఒక దగ్గర, పాదయాత్ర చేసేది మరొక దగ్గరని ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లో ఇండ్లు కూల్చి, నల్లగొండలో పాదయాత్ర చేస్తారా అని నిలదీశారు. దమ్ముంటే.. హైదరాబాద్ నుంచి పాద యాత్ర మొదలు పెట్టాలని సవాల్ విసిరారు. మీ పాదయాత్రకు ప్రజల మద్దతే ఉండి ఉంటే, ఈ నిర్బంధాలు, అక్రమ అరెస్టులు ఎందుకని రేవంత్ రెడ్డిని నిలదీశారు. మీ 11 నెలల పాలనే కాదు, మీ పాదయాత్ర కూడా నిర్బంధాల మధ్య కొనసాగుతుండడం దురదృష్టకరమంటూ విమర్శించారు. అరెస్టులు, అక్రమ నిర్బంధాలు చేసిన బీఆర్ఎస్ నాయకులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## ములాకత్ రాజకీయాలతో రేవంత్ బిజీ

మెదటిపేజీ తరువాయి

అయితే ఎమ్మెల్యేలు అంతా వెళ్తారని.. కానీ బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలపై కేసు నమోదు అయితే మాత్రం వారిని పరామర్శించరన్నారు. అభ్యర్థి లేదు కాబట్టే ఎమ్మెల్సీ ఎన్నికలకు బీఆర్ఎస్ దూరంగా ఉంటుందంటూ వ్యాఖ్య లు చేశారు. సర్పంచ్‌లు, ఆటో వాళ్ల పొట్ట కొట్టింది బీఆర్ఎస్సే అని.. మళ్ళీ వీరే వారి పట్ల సానుభూతి చెప్పేందుకు వెళ్తే వారు నమ్ముతారా అని నిలదీశారు. అందుకే కేటీఆర్‌ను అడ్డుకుంటున్నారన్నారు. ఆందోళనకారు లు కూడా ఆలోచించాలన్నారు. బీఆర్ఎస్ వాళ్ళను ఉద్యమాలకు పిలిస్తే మీరే నష్టపోతారన్నారు. బీఆర్ఎస్‌లో హరీష్ రావు ఎంతో కొంత క్రెడిబులి టీ కలిగిన నాయకులని.. అయితే కేటీఆర్ అహంకారి అంటూ వ్యాఖ్యలు చేశారు. కేటీఆర్ తమాషాలు మానేయాలని హితవుపలికారు. ప్రధాని గురించి కూడా ఏకవచనంతో మాట్లాడుతున్నారని మండిపడ్డారు. అక్రమంగా సంపాదించిన డబ్బు వల్లే అహంకారం పెరిగిందని.. ఆయన కళ్ళు నెత్తికెక్కాయంటూ విరుచుకుపడ్డారు. బండి సంజయ్, రేవంత్ ఒక్కటేనని సోషల్ మీడియా ద్వారా కేటీఆర్ నమ్మించే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. " కేటీఆర్ గత చరిత్ర ఏంటి.. గతంలో నీవు మీ నాన్న చేసిన వ్యాపారం ఏంటి. ఇన్ని ఆస్తులు ఎలా వచ్చాయి. కేటీఆర్‌కు రాజ్‌భవన్ అంటే గౌరవం లేదు. కేటీఆర్ ఆయనకి ఆయనే మలేసియా పారిపోయాడు అని ప్రచారం చేసుకున్నాడు. నీవు మలేషియా పారిపోయావ్ అనేది ఎంత నిజమో... రాజ్‌భవన్ వేదికగా నీ మీద కుట్ర జరిగింది అనేది అంతే నిజం అయ్యి ఉండొచ్చు. బీజేపీలోకి హరీష్ రావు వస్తానంటే తీసుకోవడం ... నా ఒక్కడి నిర్ణయం కాదు. మాది ఏక్ నిరంజన్ పార్టీ కాదు ... పార్టీలో అంతా కలిసి నిర్ణయం తీసుకోవాలి" అంటూ బండి సంజయ్ పేర్కొన్నారు.

## సీఎం రేవంత్‌కు ప్రధాని మోదీ శుభాకాంక్షలు

మెదటిపేజీ తరువాయి

ధన్యవాదాలు అని పేర్కొన్నారు. కాగా, ముఖ్యమంత్రిగా తొలి పుట్టిన రోజును జరుపుకుంటున్న రేవంత్ రెడ్డి మరికాసేపట్లో యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామివారిని దర్శించుకోనున్నారు. స్వామివారికి ప్రత్యేక పూజలు చేస్తారు. అనంతరం మూసీ పరీవాహక ప్రాంతాల్లో పర్యటించి రైతులతో మాట్లాడుతారు. మూసీ పునరుజ్జీవ యాత్రను ప్రారంభిస్తారు. సాయంత్రం 4.30 గంటలకు బహిరంగ సభలో పాల్గొంటారు.

## జస్టిస్ చంద్రచూడ్‌కు ఘనంగా వీడ్కోలు

న్యూఢిల్లీ,నవంబర్8(ప్రజాక్షేత్రం:

భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ నవంబర్ 10న పదవీ విరమణ చేయనున్నారు. ఈ క్రమంలో శుక్రవారం ఆయనకు చివరి పనిదినం కావడంతో సుప్రీం ధర్మాసనం ఘనంగా వీడ్కోలు పలికింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రేపటి నుంచి సర్వోన్నత న్యాయస్థానం నుంచి తీర్పులు ఇవ్వలేనన్న మాట వాస్తవమని.. అయినప్పటికీ తాను వృత్తిపరంగా పూర్తి సంతృప్తిగా ఉన్నానని చెప్పారు. మరోవైపు సుప్రీం కోర్టు తదుపరి ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సంజీవ్ ఖన్నా నియమితులలైన సంగతి తెలిసిందే. నవంబర్ 11న జస్టిస్ సంజీవ్ ఖన్నా ప్రమాణస్వీకారం చేయనున్నట్లు కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్‌రామ్ మేఘ్వాల్ ఇదివరకే వెల్లడించారు. 2025 మే 13 వరకు ఆయన సీజేఐగా కొనసాగనున్నారు.

## మార్చురిలో మృతదేహంపై బంగారం చోరీ

జోగులాంబ గద్వాల,నవంబర్8(ప్రజాక్షేత్రం:

జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానలో దారుణం చోటు చేసుకుంది. మార్చురీలో మృతదేహంపై ఉన్న బంగారం చోరీకి గురైంది. గోనుపాడు దగ్గర రోడ్డు ప్రమాదంలో మెరిసా అనే మహిళ మృతి చెందింది. మృతదేహాన్ని కుటుంబ సభ్యులు దవాఖానలోని మార్చురీలో ఉంచారు. అయితే మృతదేహాన్ని భద్రపరిచే సమయంలో ఉన్న నగలు తర్వాత కనిపించలేదు. మృతురాలి ఒంటిపై ఉన్న తులం బంగారం గుర్తుతెలియని వ్యక్తులు చోరీ చేసినట్లు గుర్తించారు.

# మోకాలికి దెబ్బ తగిలితే..

మెదటిపేజీ తరువాయి

చేశారు. నీ మూసీ దాహానికి అత్తాపూర్ ఆగమైందని, గోల్నాక గొల్లుమంటుందని, దిలుషుక్ నగర్ ఢీలా పడిందన్నారు. నీ కుట్రలకు అంబర్ పేట్, అత్తాపూర్ అతలాకుతలం అవుతుంటే.. నీ పుట్టినరోజు వేడుకలు జరుగుతున్నది ఎక్కడని ప్రశ్నించారు. అయ్యా సంబరాల రాం బాబు.. నీ అన్యాయానికి ఆవేధనలు, ఆవేశాలు, ఆక్రందనలు వినిపిస్తున్నవి, కనిపిస్తున్నవి అక్కడ కాదు.. రా ఇటు వైపు రా ఇక్కడ చెయ్యి నీ పాదాల మీద యాత్ర అంటూ ఎక్స్ వేదికగా విమర్శించారు. తేలు మంత్రం రానోడు పాము కాటుకు మంత్రం ఏసినట్లు.. పాలన తెల్వని నీకు పగ్గాలు అప్పగిస్తే ప్రజల బతుకుల్ల మన్ను పోసినవ్ అంటూ మండి పడ్డారు."మోకాలికి దెబ్బ తగిలితే బోడి గుండుకు కుట్లు వేసినట్టు ఉంది గుంపు మేస్త్రీ పాలన తీరు హైదరాబాద్ లో మూసి బాధితులు ఉంటే-నల్గొండలో మూసి పరివాహక ప్రాంత రైతులను కలవడంలో రేవంత్ రెడ్డి ఆంతర్యం ఏమిటి? అని ప్రశ్నించారు.

## సీఎం రేవంత్‌కు కేటీఆర్ జన్మదినోత్సవ శుభాకాంక్షలు

సీఎం రేవంత్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ శుభాకాంక్షలు తెలిపారు. తాను హైదరాబాద్‌లోనే ఉన్నానని, మీ ప్రభుత్వ ఏజెన్సీలు ఎప్పుడైనా రావచ్చంటూ ట్వీట్ చేశారు. విచారణకు వచ్చిన సిబ్బందికి చాయ్, ఉస్మానియా బిస్కెట్లు ఇస్తానని తెలిపారు. వారు కోరితే మీ బర్త్‌డే కేక్ కూడా కట్‌చేయిస్తానని చెప్పారు.

కాగా, అరెస్టు భయంతో కేటీఆర్ మలేషియా వెళ్తున్నారంటూ కాంగ్రెస్ పార్టీకి చెందిన ఓ న్యూస్‌పేపర్ రాసుకొచ్చిందని బీఆర్ఎస్ నేత మన్నె క్రిషాంక్ చేసిన ట్వీట్‌ను ఆయన కేటీఆర్ ట్యాగ్ చేశారు. కేటీఆర్ ప్రతిష్ఠను మసకబార్చేందుకు ఇదంతా చేస్తున్నారని మాకు తెలుసని, జర్నలిజాన్ని జోక్‌గా మార్చవద్దంటూ క్రిషాంక్ అందులో పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని తన నివాసంలో చాయ్ తాగుతూ ఈ వార్తను చదువుతూ ఉంటారని చెప్పారు.

# కెటిఆర్‌కు మతి భ్రమించింది

మెదటిపేజీ తరువాయి

హోదాలో ఉన్న తమకు అతడి ప్రతి మాటకు స్పందిచాల్సిన అవసరం లేదని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై మంత్రి పొంగులేటి మరోసారి ఫైర్ అయ్యారు. శుక్రవారం ఆయన ఖమ్మం జిల్లాలో మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ లాగా తొండాట ఆడాలనే ఉద్దేశ్యం ఇందిరమ్మ ప్రభుత్వానికి లేదని అన్నారు. అమృత్ టెండర్లలో ఒక్క రూపాయి వర్క్ రాఘవ కన్స్ట్రక్షన్స్‌కు లేవని.. ఉంటే నిరూపించాలని కేటీఆర్‌కు ఛాలెంజ్ చేశారు. తప్పుడు ఆరోపణలు చేస్తోన్న కేటీఆర్‌కి సిగ్గుండాలని ఘాటు విమర్శలు చేశారు. కేబినెట్ మంత్రికి ఎలాంటి పవర్స్ ఉంటాయో తెలియని కేటీఆర్ పదేళ్లు ఎలా పని చేసాడో అర్థం కావడం లేదని ఎద్దేవా చేశారు. ఇందిరమ్మ రాజ్యంలో తప్పు చేసిన ఎవరినైనా వదిలిపెట్టమని.. చిన్న దొరనైనా, పెద్దదొరనైనా వదిలిపెట్టమని హెచ్చరించారు. మేఘా కృష్ణా రెడ్డి కంపెనీ లేదా ఇంకొక కంపెనీకి బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఉన్నప్పుడు ఏ విధంగా రెడ్ కార్పెట్ వేశారో.. తెలంగాణ , దేశ వ్యాప్తంగా ప్రజలంతా గమనించారని.. ఆ వ్యాపారాలు చేసే సంస్థలు గమనించాయ న్నారు. ఏ కంపెనీనైనా బ్లాక్ లిస్టులో పెట్టేందుకు అర్హులైతే ప్రభు త్వం తప్పకుండా బ్లాక్ లిస్టులో పెడుతుందని స్పష్టం చేశారు. ఆఫీస్ ఆఫ్ ప్రాఫిట్ అనే క్లాజ్ తెలుసు, చట్టం ఏంటో తెలుసు.. అంత అమాయకంగా ఇక్కడ ఎవ్వరు లేరని.. తనతో సహా చట్టం విషయంలో ఎవరికి చుట్టాలు ఉండరని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఎప్పుడు పెట్టని విధంగా.. ఇందిరమ్మ రాజ్యంలో రైతులకు కోసం రూ.72 వేల కోట్ల బ్టడెట్ పెట్టామని గుర్తు చేశారు. గత పదేళ్లు రాచరిక పరిపాలన చేసిన పెద్దలు.. అది పీకుతాం, ఇది పీకుతాం ప్రభుత్వాన్ని కూలుస్తాం అంటు ప్రగల్భాలు పలుకుతున్నారని ఘాటు విమర్శలు చేశారు. ఇందిరమ్మ రాజ్యంలో కక్ష్యపూరిత రాజకీయాలు చేయమని చెప్పారు. రాష్ట్రంలో ఏ రైతుకు ఇబ్బంది లేకుండా పంట మొత్తం కోనుగోలు చేయడంలో ప్రభుత్వం ఒక్క అడుగు కూడా వెనక్కి వేయబోదని అన్నారు. గత పదేళ్లు పరిపాలించిన బీఆర్ఎస్ చేయలేనిది ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ చేస్తుందన్నారు. ప్రతిపక్షాలు మంచి సూచనలు చేస్తే ప్రభుత్వం స్వీకరించడానికి సిద్ధంగా ఉందని పేర్కొన్నారు.

## నరేడ్లగూడెం అంటే ఎర్రమటి దందా ఈ ఊరంటే మొరం

### - ఎర్రమట్టి దందా జోరుగా సాగుతున్నాయి

షాబాద్ నవంబర్ 08 (ప్రజాక్షేత్రం):

షాబాద్ మండలంలోని నరేడ్లగూడ గ్రామంలో జోరుగా ఎర్రమట్టి, మోరము దందా కొనసాగుతుంటే ఒకవైపు రెవెన్యూ అధికారులు, ఒకవైపు పోలీస్ అధికారులు చూసినట్టుగా వుండి, అధికారులు మామూలు మత్తులో మునిగిపోయారు. గ్రామస్తులు ఎంత చెప్పినా రెవెన్యూ అధికారులు, గ్రామ పంచాయితీ అధికారులు చూసి చూడనట్లు వుంటూ పట్టించుకోవడంలేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో ఒక బడా నేత ఆధ్వర్యంలో ఈ ఎర్రమట్టి తవ్వకాలు జరుగుతుందని ఎన్నిసార్లు అధికారులకు,పోలీసు సిబ్బందికి చెప్పిన పట్టించుకోవడంలేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇందులో పోలీసులకు అధికారులకు ముడుపులు అందుతున్నాయని అందుకే పట్టించుకోవడంలేదని గ్రామస్తులు అంటున్నారు. అటు పట్టా, ఇటు సొంత పొలాల్లో రైతులకు మాయమాటలు చెప్పి ఇలాంటి బడా లీడర్ నేతృత్వంలో మట్టి తవ్వకాలు జరుగుతున్నాయని ఎన్నిసార్లు చెప్పినా అధికారులు పట్టించుకోవడంలేదని గ్రామస్తులు అంటున్నారు. ఇప్పటికైనా ఈ అక్రమ మైనింగ్ ఎర్రమట్టి దందాలను అరికట్టాలని, ప్రభుత్వ అధికారులు ఇలాంటి నీచమైన సమస్యలకు సహకారం అందించవద్దని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



## అధిక ధరలు విద్యుత్ ట్రు ఆఫ్ చార్జీలు రద్దు చేయాలి.

- సిపిఎం ఇంటింటి ప్రచారం.

విశాఖపట్నం, నవంబర్ 8(ప్రజాక్షేత్రం):



అధిక ధరలు అరికట్టాలని పెంచిన నిత్యవసర ధరలను రద్దు చేయాలని, ట్రూఅప్ చార్జీల పేరుతో భారాలను ప్రజలపై మోపద్దని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలని, విద్యా ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరుతూ సిపిఎం పార్టీ ఈరోజు నుంచి వారం రోజులు పాటు ఇంటింటి ప్రచారం నిర్వహిస్తుంది. దీనిలో భాగంగా ఆరిలోవ బి ఎన్ ఆర్ నగర్ కాలనీలో ఇంటింటికి కరపత్రాలు పంచుతూ ప్రచారం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు %=ంఎఞ% కుమార్ మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ రంగ సంస్థలన్నీటిని కారోచౌగ్గా కార్పొరేట్ కంపెనీలకు కట్టబెడుతుందన్నారు. రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం నిత్యవసర ధరలు అన్నింటిని విపరీతంగా పెంచి ప్రజలపై భారాల మోపుతుందన్నారు. మార్కెట్లో మార్కెట్లో ప్రజలు ఉపయోగించే అన్ని వస్తువుల ధరలు విపరీతంగా పెరిగాయన్నారు విద్యుత్ చార్జీల పేరుతో 18 వేల కోట్ల రూపాయలు ప్రజలపై భారము మోపుతుందన్నారు ఈ భారాలకు వ్యతిరేకంగా ఈరోజు నుంచి 14వ తేదీ వరకు ఇంటింటికి కరపత్రాలు పంచుతూ ప్రచారం చేస్తున్నామన్నారు సచివాలయాల దగ్గర నిరసనలు తెలియజేయాలన్నారు. 14వ తేదీన అన్ని ఎమ్మార్వో ఆఫీస్ వద్ద జరిగే ధర్నాలలో పెద్ద ఎత్తున ప్రజల పాల్గొని తమ నిరసనలు తెలపాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు .నరేంద్రకుమార్, డి.నాగరాజు,a. రమణ, సన్యాసమ్మ, లక్ష్మి ,నరేష్ బాషా లతో పాటు ప్రజలు పాల్గొన్నారు.ఇట్లు v.నరేంద్రకుమార్ సిపిఎం జోన్ కమిటీ సభ్యులు.

## యూజీడి వర్క్సను ప్రారంభించిన డాక్టర్ కందుల నాగరాజు



విశాఖ, దక్షిణం నవంబర్ 8 (ప్రజాక్షేత్రం):

అల్లిపురం నేరెళ్ల కోనేరు జంక్షన్ నుండి చావుల మధుం రోడ్డు వరకు రూ.20 లక్షల వ్యయంతో భూగర్భ నీటిపారుదల వ్యవస్థ పైపులైన్ల (యూజీ డి) పనులను విశాఖ దక్షిణ నియోజకవర్గ జన సేన నాయకులు,32వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ కందుల నాగ రాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంట్రాక్టర్ చక్రవర్తి ఆధ్వర్యంలో ఈ ప్రాజెక్టు ను చేపట్టడం జరుగుతుందని అన్నారు. 32వ వార్డును మోడల్ వార్డు గా తీర్చి దిద్దడమే తన లక్ష్యమన్నారు. ఇందుకోసం తాను అహర్ని శలు కృషి చేస్తున్నానని చెప్పారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు చేరవేయడంలో తాను సఫలమయ్యానని అన్నారు. అలాగే తన సొంతనిధులతో కూడా చాలా సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.తను చేస్తున్న మంచి పనులకు ప్రజల నుంచి అనూహ్య స్పందన వస్తుందన్నారు. అలాగే స్థానిక ఎమ్మె ల్యే వంశీ కృష్ణ శ్రీనివాస్ తమ వార్డు అభివృద్ధికి ఇతోధికంగా సహకరిస్తున్నారని చెప్పారు. ఆయన సేవలు మరువలేనివని అన్నారు. ఈ సందర్భంగా ఆయనకు కృతజ్ఞతలు తెలియజేస్తు న్నట్లు పేర్కొన్నారు. అదే విధంగా జనసేన, టిడిపి, బిజెపి కూట మి నాయకుల సహకారాంతో వార్డును మరింత అభివృద్ధి పరి చేందుకు కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు నారా నాగేశ్వరావు, మంత్రి శాలివాహన, కొట్టాల రమేష్, నీల బాబు, సిపిఐ బుజ్జి,కందుల రాజశేఖర్, మద్ది రాజశేఖర్ రెడ్డి,నాగేంద్ర, సూరి, పైడ్రాజు, కృష్ణ, బుజ్జి, ప్రసాద్, జానకి, శ్రీదేవి, దక్షిణ నియోజకవర్గం యువ నాయ కులు, కందుల బద్రీనాథ్, కందుల కేదార్నాథ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి పుట్టినరోజు వేడుకలు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట ప్రజాక్షేత్రం: నవంబర్ 08

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులుశ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారి పుట్టినరోజు సందర్భంగా అశ్వారావుపేట శాసనసభ్యులు జారె ఆదినారాయణ గారి ఆధ్వర్యంలో గండుగులపల్లి క్యాంపు కార్యాలయంలో దమ్మపేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిమానులు కార్యకర్తల మధ్య కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ ఇటువంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని ఆ భగవంతుని దయతో ఆయురారోగ్యాలతో ఉంటూ ఈ రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి సంక్షేమం వైపు తీసుకెళ్లాలని ప్రజలకు సంక్షేమ పథకాలు అందించి మరింత దగ్గర అవ్వాలని కోరుతూ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు... అనంతరం దమ్మపేట మండల కేంద్రంలో వైయస్సార్ సెంటర్లో స్థానిక నాయకులు నిర్వహించిన పుట్టినరోజు వేడుకలలో పాల్గొన్నారు.



# అమరుల త్యాగాల స్ఫూర్తితో పోరాడుదాం

## - కార్మిక రాజ్య స్థాపన కోసం ఉద్యమిద్దాం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి ప్రజాక్షేత్రం: నవంబర్ 08

మాస్ లైన్ జిల్లా కార్యవర్గ సభ్యులు పార్టీ మండల కార్యదర్శి ములకలపల్లి మండలం తిమ్మంపేట పంచాయతీ రాజీవ్ నగర్ గ్రామంలో కామ్రేడ్ మడకం ఎర్రన్న సంస్మరణ సభ ఎంత ఘనంగా నిర్వహించడం జరిగింది.మడకం ఎర్రన్న స్థూపానికి గ్రామ కార్యదర్శి తూర్పం రామ్మూర్తి జెండా ఎగురవేసి అమరవీరుల సంస్మరణ సభకు అధ్యక్షత నిర్వహించడం జరిగింది.ఈ సభకు పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నుపా భాస్కర్,జిల్లా కమిటీ సభ్యులు కల్లూరు కిషోర్,నిమ్మల రాంబాబు పార్టీ మండల కార్యదర్శి కోర్సా రామకృష్ణ పాల్గొని కామ్రేడ్ మడకం ఎర్రన్న స్థూపానికి ఘనంగా నివాళులర్పించడం జరిగింది.అనంతరం ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ.అమరవీరుల త్యాగాల పోరాటాల స్ఫూర్తితో వారి ఆశయ సాధన కోసం పోరాడడమే వారికి మనం ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు.అమరవీరుల త్యాగాల,పోరాటాల స్ఫూర్తితో వారి ఆశయ సాధనకై పోరాడలని భూమి,భుక్తి,విముక్తి కోసం,దోపిడీ పీడనలు లేని సమ సమాజ స్థాపన





కోసం కలలు కని,ఎందరో తమ అమూల్యమైన జీవితాలను ఉద్యమం కోసం అంకితం చేసి, నిజాయితీ గా, నిస్వార్ధంగా పనిచేస్తూ,ఆశయ సాధన కోసం తమ అమూల్యమైన ప్రాణాలను అర్పించి అమరులైనారు అన్నారు శ్రమ దోపిడి కి వ్యతిరేకంగా పోరాడలని, కార్మిక రాజ్య స్థాపన కోసం ఉద్యమించాలని. అత్యున్నత మైన వర్గ పోరాటాల సిద్ధాంతం,కమ్యూనిజం కోసం ధారపోసిన త్యాగధనుల చరిత్ర మహోన్నత మైనదని, దానిని సదా గుర్తు చేసుకోవాలి వారి త్యాగాన్ని,పోరాటాన్ని,సిద్ధాంతాన్ని,ఎత్తి పట్టుకొని స్ఫూర్తిగా తీసుకొని ముందుకు నడవాలి,ఎర్రజెండా రెపరెపల్లో పోరాటాల సవ్వడిలో అమరమూర్తుల ఆశయాల స్వప్నాలను వీక్షించాలి.కమ్యూనిస్టు ఉద్యమాలలో ఎందరో తమ ప్రాణాలర్పించారని మాట్లాడారు.ఉద్యమాలలో ప్రాణాలర్పించిన అమరులను యాది చేసుకోవడం మన బాధ్యత మరణించిన అమరుల స్ఫూర్తితో ఉద్యమాలలో ముందుకు పోవాలని మాట్లాడారు.ఈ సభలో అరుణోదయ కళాబృందం ప్రత్యేక ఆకర్షణయంగా నిలిచింది.ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు రైతు సంఘం డివిజన్ కార్యదర్శి నకిరికంటి నాగేశ్వరరావు మండల కమిటీ సభ్యురాలు నూప సరోజిని,వెల్కమ్ చలమన్న పార్టీ గ్రామ కార్యదర్శులు సున్నం కృష్ణ చుక్క వెంకన్న ఊటుకూరు జోగానందం కురుశం కృష్ణమూర్తి మడకం రాజులు మడకం రాజు మడకం గంగులు మడకం నరేంద్ర నాగరాజు స్వయం వెంకటమ్మ కొంద్రు ధర్మరాజు వెలకం వెంకటేష్ స్వయం రాము జయమ్మ లాలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదంలో కళ్ళుగీత కార్మికుడికి ఆపన్న ఆస్తమించిన ఈత శెట్టి బజ్జి సంక్షేమ సేవా సంఘం

గాజువాక, నవంబర్ 8(ప్రజాక్షేత్రం):



76వ వార్డు నడుపూరు కల్లుగీత కార్మికుడైన పీతరమణ కల్లు గీస్తున్న సమయంలో చెట్టు మీద నుండి పడిపోయి వెన్నెముక విరిగిపోయింది. సుమారుగా 6 7 నెలల నుంచి మంచానికే పరిమితమయ్యారు. కల్లుగీత కార్మికునికి యాత ,శెట్టిబలిజ, గౌడ ,ఈడిగా శ్రీశైలం సంక్షేమ సంఘం వైస్ చైర్మన్ అండీ బోయిన అప్పారావు ప్రధాన కార్యదర్శి వనము నాగేశ్వరరావు, ఏపీ హైకోర్టు న్యాయవాది యాత సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు అండిబోయిన లక్ష్మి చేతుల మీదుగా నిత్యవసర సామాగ్రి ,బియ్యం పప్పులు ,సబ్బులు ,బట్టలు అందించడం జరిగింది . ఈ సందర్భంగా అండిబోయిన లక్ష్మి మాట్లాడుతూ కల్లుగీత వృత్తి చాలా ప్రమాదకరమైనది చాలామంది కల్లుగీత కార్మికులు చెట్టు మీద నుండి పడిపోయి ప్రాణాలను కోల్పోతున్నారు. కార్మికులు కొంతమంది వెన్నెముక విరిగిపోయి మంచానికి పరిమితమైపోతున్నారు. ఈత కార్మికుల పైన ఆధారపడిన కుటుంబాలు చాలా దీన పరిస్థితికి చేరుకుంటున్నాయి. తక్షణమే ప్రభుత్వం అండగా నిలబడి సహాయ సహకారాలు అందించాలి. శెట్టిబలి ,ఈత సంఘం పెద్దలు ,ఎన్జీవోలు మానవత్వం ఉన్న ప్రతి ఒక్కరు వారిని ఆదుకోవాలి. 76వార్డ్ నాయకులు ముందుగా కష్టాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్లి వాళ్లకి సహాయం అందించాలని .ఇంటి యజమాని మంచాన పడటంతో ఆ కుటుంబం జీవనం సాగించడం కష్టతరం. తక్షణమే ప్రభుత్వం పెన్షన్, ఇన్సూరెన్స్ ,ఇవ్వటంలో జాప్యం చేయకుండా వారిని ఆదుకోవాలని తెలియజేశారు. కార్యక్రమంలో మల్లుల సూర్యనారాయణ కళ్ళ గీత సంఘ ప్రెసిడెంట్ పీత సన్యాసిరావు, పితాని భాస్కరరావు, చప్పిడి నాగరాజు, వంగల అప్పలరాజు, సుక్క ఈశ్వరరావు, పితాని పాత్రుడు, గెద్దాడ అప్పలరాజు, పితాని శంకర్, బత్తిన రాము బాబురావు, సంఘ సభ్యులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన జనసేన పార్టీ

పెందుర్తి, నవంబర్ 8(ప్రజాక్షేత్రం):



జీవీఎంసీ 96 వ వార్డులో జీవీఎంసీ తెలుగుదేశం పార్టీ ఫ్లోర్ లీడర్ 96వ వార్డు కార్పొరేటర్ పీలా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో 5 కోట్ల 50 లక్షల రూపాయలతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన జనసేన పార్టీ ఉమ్మడి విశాఖపట్నం రూరల్ జిల్లా అధ్యక్షులు పెందుర్తి నియోజకవర్గం శాసనసభ సభ్యులు పంచకర్ల రమేష్ బాబు . ఈ యొక్క కార్యక్రమంలో భాగంగా ఈరోజు ఉదయం నుండి జీవీఎంసీ 96వ వార్డులో మొదటగా పెందుర్తి నియోజకవర్గం జీవీఎంసీ 96 వ వార్డులో శ్రీ శ్రీ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం రోడ్డు నందు ఫుట్ పాత్ ఘాట్ రోడ్డు వద్ద సిసి రోడ్డు మరియు శారద నగర్ నందు యోగా కేంద్రం నిమిత్తం 79.30 లక్షల రూపాయలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన నిర్వహించడం జరిగినది జీవీఎంసీ 96 వ వార్డు దగ్గువనిపాలెం కాలనీలో 19.94 లక్షల రూపాయలతో సామాజిక భవన నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమాలు నిర్వహించడం జరిగినది జీవీఎంసీ 96 వ వార్డులో నల్ల క్వారీ ప్రధాన రహదారికి 19.50 లక్షల రూపాయలతో హార్ట్ మిక్స్ తారు రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించడం జరిగినది జీవీఎంసీ 96వ వార్డు దుర్గ ఆదర్శనగర్ కాలనీలో 19.50 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించడం జరిగినది జీవీఎంసీ 96వ వార్డు నల్ల క్వారీ నుండి హనుమాన్ టెంపుల్ వరకు 1కోటి 98 లక్షల రూపాయలతో వరద నీటి కాలువ నిర్మాణం శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించడం జరిగినది జీవీఎంసీ 96వ వార్డు పులగని పాలెం సూర్య నగర్ లో 91.10 లక్షల రూపాయలతో పార్కునకు చుట్టూ ప్రహరీ కూడా మరియు బహిరంగ వ్యాయామశాలకు నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించడం జరిగినది జీవీఎంసీ 96వ వార్డు ప్రశాంతి నగర్ పోర్ట్ కాలనీలో 89.78 లక్షల రూపాయలతో వారు చుట్టూ ప్రహార కూడా మరియు బహిరంగ వ్యాయామశాల నిర్మాణం కొరకు శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించడం జరిగినది జీవీఎంసీ 96 వ వార్డు పెందుర్తి రాతి చెరువు భూలకమ్మ గుడి ఉండి రోడ్లో 36.30 లక్షల రూపాయలతో సిసి రోడ్లు సీసీ కాలవలో మరియు కల్వర్టు నిర్మాణం కొరకు శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో గౌరవ శాసనసభ సభ్యులు పంచకర్ల రమేష్ బాబు తో జీవీఎంసీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ చిరంజీవి గారు, 96వ జీవీఎంసీ కార్పొరేటర్ శ్రీనివాసరావు , భారతీయ జనతా పార్టీ పెందుర్తి ఇంచార్జ్ గొర్లి రామునాయుడు , పెందుర్తి నియోజకవర్గం ఉమ్మడి ఎన్ డి ఏ నాయకులు రాజేంద్రప్రసాద్ , జతేంద్ర ,రమేష్ గారు, కిల్లి రమేష్ , గొర్ల అప్పారావు , సేనాపతి సోమశేఖర్ , ఆర్ ఎస్ నాయుడు , పిన్నింటి, పార్వతి , హరి గోపాల్ , మరియు తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీ మరియు భారతీయ జనతా పార్టీల ముఖ్య నాయకులు కార్యకర్తలు మరియు గ్రామ పెద్దలు ఈ యొక్క కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రమాదకరంగా రోడ్డుపై పడిన బొగ్గు పెళ్లలు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజాక్షేత్రం
చంద్రుగొండ:నవంబర్ 08



చంద్రుగొండ ప్రధాన కూడలిలో బొగ్గు పెళ్లలు ప్రమాదకరంగా రోడ్డుపై పడుతున్నాయి. రాత్రి సమయాల్లో బొగ్గు టిప్పర్ డ్రైవర్ల నిర్లక్ష్యపు డ్రైవింగ్ కారణంగా ఇలా జరుగుతోందని స్థానికులు చెబుతున్నారు. మలుపుపై అతివేగంగా తిప్పుతున్నారని ఈ క్రమంలో వాహనం అదుపుతప్పి పడిపోతే పరిస్థితి ఏంటని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. పోలీసులు వేగ నియంత్రణకు చర్యలు తీసుకోవాలని, డ్రైవర్లకు అవగాహన కల్పించాలంటున్నారు

## కలప లాగ్ హ్యాండ్లింగ్‌లో అదానీ గంగవరం పోర్టు సరికొత్త రికార్డు సాధించింది



విశాఖపట్నం, నవంబర్ 08(ప్రజాక్షేత్రం):

భారతదేశంలోని అత్యంత లోతైన మరియు మోడెమ్ పోర్ట్‌లలో ఒకటైన అదానీ గంగవరం పోర్ట్ ఈరోజు 4,392 మెట్రిక్ టన్నుల మరియు 4,206 మెట్రిక్ టన్నుల కలప లాగ్‌లను నిర్వహించడం ద్వారా కొత్త రికార్డును నెలకొల్పింది. మంగుస్తా. పోర్ట్ వృద్ధిపై 52% ఒకే రోజులో దాని మునుపటి రికార్డు 2,900 మెట్రిక్ టన్నులను అధిగమించింది.నిర్వహణ సమర్ధవంతంగా కార్గో హ్యాండ్లింగ్ మరియు రైల్వే సౌకర్యాల కోసం మౌలిక సదుపాయాలలో వ్యూహాత్మక పెట్టుబడులు పెట్టడం వలన పోర్ట్ దాని మునుపటి రికార్డులను అధిగమించగలిగింది. పోర్ట్ %ఖీ%24లో మరింత కార్యాచరణ రికార్డులను నెలకొల్పాలని మరియు పరిశ్రమలో అత్యుత్తమ సేవలను తన వినియోగదారులకు అందించాలని భావిస్తోంది. అదానీ గంగవరం పోర్ట్ యొక్క కార్యాచరణ నైపుణ్యం మరియు దాని అధునాతన మౌలిక సదుపాయాల సామర్థ్యం, ఇది అధిక ఉత్పాదకతను అనుమతిస్తుంది మరియు భద్రతకు ప్రాధాన్యత ఇస్తుంది. పోర్ట్ బృందం యొక్క అంకితభావం మరియు సామర్థ్యం పనితీరును ఆప్టిమైజ్ చేయడంలో మరియు షిప్పింగ్ మరియు లాజిస్టిక్స్ పరిశ్రమ యొక్క పెరుగుతున్న డిమాండ్‌లకు మద్దతు ఇవ్వడంలో సదుపాయం యొక్క కొనసాగుతున్న నిబద్ధతను నొక్కి చెబుతుంది.ఈ సందర్భంగా అదానీ గంగవరం పోర్ట్ లిమిటెడ్ మేనేజ్‌మెంట్ మాట్లాడుతూ, "ఈ విజయం పట్ల మేము చాలా సంతోషిస్తున్నాము. అదానీ గంగవరం పోర్ట్‌లో మేము ఎల్లప్పుడూ మా కస్టమర్‌లకు ఉత్తమమైన సేవలను అందించడానికి ప్రయత్నిస్తున్నాము. మేము అత్యంత సమర్థవంతమైన పోర్ట్ కార్యకలాపాలతో పాటు భారతీయ దిగుమతిదారులకు గణనీయమైన ఆర్థిక ప్రయోజనాలను అందిస్తున్నాము. వేగవంతమైన టర్న్‌అరౌండ్ టైమ్ %ఉ% డెలివరీతో తరలింపు వ్యవస్థలు ఓడరేవులో ఆధునిక డీప్-వాటర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ నుండి ప్రయోజనాలను పొందడం మాకు చాలా సంతోషంగా ఉంది.

## అంకంపాలెం ఏకలవ్య పాఠశాలను ఆకస్మికంగా సందర్శించిన ఎమ్మెల్యే జారె



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట ప్రజాక్షేత్రం: నవంబర్ 08

ఉపాధ్యాయుల పనితీరుపై ఆగ్రహం దమ్మపేట మండలం అంకంపాలెం ఏక లవ్య పాఠశాలను ఎమ్మెల్యే జారె ఆదినారాయణ గారు ఆకస్మికంగా సందర్శి ంచి ప్రతి విభాగాన్ని సున్నంగా తనిఖీ చేశారుపాఠశాల రికార్డులు పరిశీలిం చి ఉపాధ్యాయుల పనితీరుపై ఆగ్రహం వ్యక్తం చేసి పద్ధతి మార్చుకోకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. అలాగే మెస్ చార్జీలు పెంచి రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా మెనూ జారీ చేసినాగాని పాఠశాలలో పాత మెను అనుసరిస్తూ విద్యార్థులకు ఆహారం అందిస్తున్న విషయాన్ని స్వయంగా గమనించి వండిన ఆహార పదార్థాలను పరిశీలించి అసంతృప్తి వ్యక్తం చేశారు. వెంటనే కొత్త మెనూ పాటించి విద్యార్థులకు పౌష్టిక ఆహారం అందించాలని ఆదేశించారు. విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధించాలని లేనిపక్షంలో ఉపాధ్యాయులపై తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# శ్రీ శ్రీ బుగ్గరమేశ్వరస్వామి దేవస్థానంలో బహిరంగ వేలం పాట

- ఈఓ మద్దిలేటి ఆధ్వర్యంలో ప్రశాంతంగా ముగిసిన వేలం పాట
- గతంలో కంటే 3.85 లక్షలు పెరిగిన ఆదాయం
- ఉత్సాహంగా వేలం పాటలో పాల్గొన్న వివిధ గ్రామాల ప్రజలు



ఓర్వకల్ 08 నవంబర్( ప్రజాక్షేత్రం )

మండలం లోని ప్రసిద్ధి గాంచిన దేవాలయాలలో ఒక్కటైనా శ్రీ బుగ్గరమేశ్వర స్వామి దేవస్థానం నందు శుక్రవారం ఎండోమెంట్ ఆఫీసర్ మద్దిలేటీ ఆధ్వర్యంలో దేవస్థాన ప్రాంగణంలో టెంకాయలు అమ్ముకునే హక్కు, పార్కింగ్ ఫీజు వసూలు చేసుకునే హక్కు, తాత్కాలిక కళ్యాణ మండపంలో నిర్మించుకునే హక్కు, సుంకిరెడ్డి



సత్రం, సదానంద సత్రంలయందు, సప్లై సామాను పెట్టుకునే హక్కు, దేవస్థాన సత్రాల యందు సప్లై సామాన్లు పెట్టుకునే హక్కు, 3 అంగళ్లు, దేవస్థానం మామిడి తోట ఫల సహాయం పొందే హక్కు, దేవస్థానం ప్రాంగణం నందు ఐస్క్రీం అమ్ముకునే హక్కు, టెంకాయ చిప్పలు ప్రోగు చేసుకునే హక్కు, దేవస్థానం ప్రాంగణం బయట చెప్పుల స్టాండ్ పెట్టుకునే హక్కు, వీటికి సంబందించి దేవస్థానం నందు బహిరంగ వేలం పాట నిర్వహించారు ఈ వేలం పాటలో వివిధ గ్రామాల ప్రజలు ముందుగా డిపాజిట్ చెలించి వేలం పాటలో పాల్గొన్నారు ఈఓ మద్దిలేటి తెలిపిన వివరాల గతం లో కంటే ఈ సంవత్సరం 3.85 లక్షలు వేలం పాట ఆదాయం పెరిగినట్లు గత సంవత్సరంలో 14.33 లక్షలు ఈ సంవత్సరం వేలం పాట 18.18 లక్షలు వేలంపాట జరిగింది అని ఈఓ తెలియజేసారు ఈ సంవత్సరం వేలం పాట పాడి ఒక్క సంవత్సరం కు కైవసం చేసుకున్న సభ్యుల వివరాలు టెంకాయల అంగడి బి రాము 3.56 లక్షలు,వెహికల్ పార్కింగ్ డి రవికుమార్ 3.63 లక్షలు,తాత్కాలిక కల్యాణ మండపం డి గోగారి 1.2 లక్షలు టీటీడీ కల్యాణ మండపం మరియు సప్లై సామాన్లు బాడుగ కే హరి 6.53 లక్షలు, దేవస్థానం సత్రాల యందు సప్లై సామాన్లు పెట్టుకునే హక్కు టీ రవికుమార్ 2.10 లక్షలు, దేవాలయందు ఒకటోవ అంగడి సి భాస్కర్ 22 వేలు,దేవాలయందు రెండొవ అంగడి బి మహేష్ 17 వేలు,దేవస్థానం మామిడి తోట ఫలాలు హక్కు పి వెంకటసుబ్బయ్య 23 వేలు,దేవస్థానం ప్రాంగణం లోని ఐస్ అమ్ముకునుటకు వెంకట సుబ్బయ్య 67.5 వేలు,దేవస్థానం ప్రాంగణం లో చెప్పుల స్టాండ్ %చీ%. సుబ్బా హుస్సేన్ 5 వేలు,ఈ విదంగా వేలం పాట పాడి షాపులను కైవసం చేసుకున్నా లబ్ధిదారులు దేవాదాయ శాఖ నిబంధనల పాటించాలని ఈఓ తెలియజేసారు ఈ కార్యక్రమం లో కర్నూలు ఇన్స్పెక్టర్ డి రమేష్, ఈఓ గురు రెడ్డి,ఈఓ చంద్రశేఖర్ రెడ్డి, పెద్దస్వామి, కే. వి మధు, మల్లెల ప్రశాంత్, వడ్డే జయకృష్ణ,నరేంద్ర, రవికుమార్,వెంకట సుబ్బయ్య, రాము, రవి, బజారు వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.



స్పోర్ట్స్ మీట్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే జారె



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట ప్రజాక్షేత్రం: నవంబర్ 08

దమ్మపేట మండల కేంద్రంలోని సెంట్ మేరీస్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో ఈనెల 14వ తారీకు చిల్డ్రన్స్ డే సందర్భంగా నిర్వహిస్తున్న యాన్యువల్ ఇన్నర్ స్పోర్ట్స్ మీట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక శాసనసభ్యులు జారె ఆదినారాయణ గారు హాజరయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల సిబ్బంది ఘన స్వాగతం పలికి శాలువాతో సన్మానించి అనంతరం క్రీడలను ఉద్దేశించి ఎమ్మెల్యే గారు ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు,

## తెలుగుదేశం పార్టీ హడాక్ కమిటీ సమావేశం



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రగొండ ప్రజాక్షేత్రం: నవంబర్ 8

అశ్వారావుపేట నియోజకవర్గం చంద్రుగొండ మండలంలో తెలుగుదేశం పార్టీ హడాక్ కమిటీ సమావేశం జరిగింది మండల అధ్యక్షులుగా వారాధి సత్యనారాయణ ప్రధాన కార్యదర్శిగా చాపల మడుగు వెంకటేశ్వర్లు ఉపాధ్యక్షులు నెక్కడపు శ్రీనివాసరావు గూగుల్ బాలు రాచర్ల వెంకటేశ్వర్లు అధికార ప్రతినిధిగా సున్నం శోభన్ కార్యదర్శి చెరుకూరి కిరణ్ పదం నాగరాజు ప్రచార కార్యదర్శిగా పోడం శేఖర్ కార్యదర్శి ఓక మోహన్ రావు జాయింట్ సెక్రెటరీ జంగా శ్రీనివాస్ రెడ్డి కార్యవర్గ సభ్యులు బేటి సోమయ్య సిద్ధిని సీతారాములు మొదలైన వారు ఉన్నారు తెలుగు యువత అధ్యక్షులు కృష్ణార్జున మైనార్టీ అధ్యక్షులు ఎస్ కె కార్యదర్శి ఎస్టీ సెల్ అధ్యక్షులు పద్దం నాగరాజు కార్యదర్శి జి లాలు ఎస్సీ సెల్ అధ్యక్షులు నారపోగు రాంబాబు తెలుగు మహిళ అధ్యక్షురాలు బి విజయలక్ష్మి కార్యదర్శి బేతి బేబీ కుంజ బుచ్చమ్మ తెలుగు రైతు బెల్లంకొండ పరమేశ్వర రావు వాణిజ్య విభాగం బోడెం సత్యనారాయణ తూము శ్రీనివాసరావు కార్యదర్శి ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన జిల్లా నాయకులు కొదుమూరి సత్యనారాయణ గారు పోటు వేణు పదం వెంకటి మొదలైన వారు హాజరైనారుఈ కమిటీ సభ్యులు మొత్తం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది రేపటి నుంచి తెలుగు దేశం సభ్యత్వం గ్రామ గ్రామాన చేర్పించాలని నిర్ణయించాము మరియు గ్రామ కమిటీలు నియామకం చేయాలని నిర్ణయించినాము రైతు సమస్యల పైన మంగళవారం రోజు ధర్నా కార్యక్రమం ఉంటుంది అందరూ పాల్గొన వలసిందిగా కోరుచున్నాము ఇట్లు తెలుగుదేశం పార్టీ చనిపోయిన మండలం

## ముత్యాలమ్మ తల్లి ఆలయ ప్రతిష్టలో పాల్గొన్న తాటి

భద్రాద్రి కొత్తగూడెం దమ్మపేట ప్రజాక్షేత్రం: నవంబర్ 08



దమ్మపేట మండలం మందలపల్లి గ్రామంలో ముత్యాలమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి ముత్యాలమ్మ తల్లి దీవెనలు అశ్వారావుపేట నియోజకవర్గ ప్రజలపై ఎల్లవేళలా ఉండాలని కోరుకున్న అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు గారు

## ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు



ఆర్మూర్ నవంబర్:08(ప్రజాక్షేత్రం)

ఆర్మూర్ నియోజకవర్గ బాధ్యుడు పొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరకంటీ చిన్నారెడ్డి ఆధ్వర్యం లో శుక్రవారం మండలంలోని చేపూర్. పల్లె (హరిపూర్) రెండు గ్రామా శాఖల అధ్యక్షుల సమక్షంలో జిల్లా పరిషత్ హైస్కూల్లో అంగన్వాడీ కేంద్రం లో ప్రైమరీ స్కూల్లో నాయకులు,కార్యకర్తల మధ్య ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 56వ జన్మదినన్ని ఘనంగా జరుపుకున్నారు.అనంతరం పిల్లలకు పండ్లు పంప్పిణి చేసారు ఈ సందర్భంగా చిన్నారెడ్డి మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆర్మూర్ నియోజకవర్గ ప్రజల పక్షాన శుభాకాంక్షలు తెలిపారు. ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ప్రార్థిస్తున్నట్టు తెలిపారు.పడి లేచిన కెరటం రేవంత్ రెడ్డి అని. ఐదేళ్ల క్రితం పట్టుబట్టి ఎమ్మెల్యేగా ఓడించిన పార్టీని.అధికారం నుంచి దూరం చేశాడు. జైలుకు పంపించిన కె సి ఆర్ను ప్రజల సహకారంతో ఇంటింకి పంపించి. ఇంది రమ్మ రాజ్యం తెచ్చి ముఖ్యమంత్రి పీఠం ఎక్కాడని కొనియాడారు జడ్పిటిసిటు సి ఏం అయినా ఏకైక వ్యక్తి సీఎం రేవంత్ రెడ్డి అని వారు అన్నారు. పైనున్న అమరవీరుల ఆత్మలు మురిసేటట్టు పాలన కొనసాగిస్తున్నారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో చేపూర్ గ్రామ శాఖ అధ్యక్షుడు దాసరి శ్రీకాంత్. పల్లె గ్రామ శాఖ అధ్యక్షుడు రామ్ సన్. మాజీ ఎంపీటీసీ జన్నెపల్లి గంగాధర్. ఎల్క రంజిత్.మాజీ పిఎసిఎస్ డైరెక్టర్ సారంగి శాంతి కుమార్. మాజీ ఉప సర్పంచ్ కటికే శ్రీనివాస్. . దాసరినాగరాజు. ఉపాధ్యక్షుడు జోరీగ ధర్మయ్య. మాజీ వార్డ్ మెంబర్ ఆరే రాజు. కార్యదర్శి ఆది సంతోష్. సర్దా గంగాధర్. మేకల రాకేష్. కొంపల్లి సుధాకర్. తోటపల్లి దేవరాజ్. తదితరులు పాల్గొన్నారు.

## అనకాపల్లి నియోజకవర్గంలో పండుగల
# టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం..

- అనకాపల్లి పట్టణం గవరపాలెంలోని వేగి వీధి,చిన్న హై స్కూల్ ప్రాంతాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమం ...
- టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం వేగవంతం చేయండి
- రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ & ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్, అనకాపల్లి నియోజకవర్గ టీడీపీ ఇంచార్జీ మరియు మాజీ శాసనసభ్యులు పీలా గోవింద సత్యనారాయణ , రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్, జిల్లా టీడీపీ అధ్యక్షుడు బత్తుల తాతయ్య బాబు



అనకాపల్లి పట్టణం, నవంబర్ 8(ప్రజాక్షేత్రం):

జీవీఎంసీ 81వ వార్డు గవరపాలెంలోని వేగి వీధి, చిన్న హై స్కూల్ ప్రాంతాలలో రాష్ట్ర బీసీ సాధికార కన్వీనర్, 81వ వార్డు టీడీపీ ఇంచార్జీ మళ్ళ సురేంద్ర ఆధ్వర్యంలో జరిగిన తెలుగుదేశం పార్టీ సభత్వ నమోదు కార్యక్రమంలో రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ %డ% ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్, అనకాపల్లి నియోజకవర్గ టీడీపీ ఇంచార్జీ మరియు మాజీ శాసనసభ్యులు పీలా గోవింద సత్యనారాయణ , రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్, జిల్లా టీడీపీ అధ్యక్షుడు బత్తుల తాతయ్య బాబు లి పాల్గొన్నారు.ఈ సందర్భంగా దేశంలో ఎక్కడా లేనివిదంగా లి100 రూపాయిలకే 5లక్షల ప్రమాద భీమాను కల్పిస్తున్న ఘనత టీడీపీ దే అని అన్నారు.అనకాపల్లి నియోజకవర్గంలో 30వేలు సభ్యత్వాలు నమోదు లక్ష్యంగా పెట్టుకున్నామని అన్నారు.ప్రమాద భీమాతో పాటు ముఖ్యమంత్రి వర్యులు,టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ,టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రివర్యులు నారా లోకేష్ బాబు ,టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు కార్యకర్తలకు విద్యా, వైద్యంలో కూడా అండగా నిలిస్తున్నారని అన్నారు.ప్రతి కార్యకర్త సభ్యత్వం నమోదు చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మారిశెట్టి శంకర రావు,వేగి కృష్ణ,బెల్లాన శ్రీనివాసరావు, యండకుర్తి అప్పల రాజు,జెర్రిపోతుల నూకరాజు,భాను చందర్ అఖి, గణేష్, మళ్ళ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## తన వంతు సహాయంగా విద్యార్థులకు బెల్టులు బహుకరణ

నర్సాపూర్ నియోజవర్గంనవంబర్, 08.( ప్రజాక్షేత్రం)



మెదక్ జిల్లా శివ్వంపేట మండలం చిన్న గొట్టిముక్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆంగ్ల ఉపాధ్యాయునిగా విధులు నిర్వ హిస్తున్న బొమ్మ శ్రీనివాస్ ఆ పాఠశాలలో గల 166 మంది విద్యార్థులకు సుమారుగా 21000 రూపాయల తన సొంత డబ్బులు ఖర్చు పెట్టి ప్రైవేటు విద్యార్థులకు దీటుగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు అలాగే ఉండాలని బెల్టులు అందజేశారు పాఠశాలకు వస్తున్నామా విధిలు నిర్వహిస్తున్న మా ఇంటికి వెళ్తున్నామా అనే విధానంలో ఆలోచించకుండా నా పాఠశాల పిల్లలు కూడా మంచిగా ప్రైవేట్ పాఠశాల పిల్లల లాగా కనిపించాలనే ముఖ్య ఉధ్యేశంతో ఆంగ్ల ఉపాధ్యాయులు శ్రీనివాస్ ఈ విధంగా పాఠశాల విద్యార్థులకు సహాయం చేయడం అనేది ఎంతో గర్వించదగ్గ విషయం ఈ ఉపాధ్యాయుని లాగే పాఠశాలకు ఒక ఉపాధ్యాయుడు ఉంటే మన రాష్ట్రంలో ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు తయారవుతాయి ఈ విధంగా ఆలోచన చేసినందుకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఎం ఈ ఓ బుచ్చ నాయక్, ఉపాధ్యాయులు తోటి ఆంగ్ల ఉపాధ్యాయుడు అయిన శ్రీనివాస్ని అభినందించారు పాఠశాల విద్యార్థులందరూ ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలి:జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

- పతిరోజు రికార్డుల నిర్వహణ ఉండేలా చూడాలి.
- ఆసుపత్రికి సంబంధించి పలు మౌలిక వసతుల గురించి ఆరా తీశారు.



పెద్దేముల్ నవంబర్ 8(ప్రజాక్షేత్రం):

పేద ప్రజలకు ప్రభుత్వ దవాఖానాలో మెరుగైన వైద్యం అందించాలని వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ డాక్టర్లను ఆదేశించారు. శుక్రవారం పెద్దేముల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రికి సంబంధించి పలు రికార్డులను పరిశీలించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ క్రమంలో ప్రతిరోజు ఆసుపత్రికి వచ్చే రోగుల వివరాలు రిజిస్టర్ లలో నమోదు చేయాలని సూచించారు. కాగా ఇప్పటివరకు ఎంతమంది డెలివరీ అయ్యారు, ఎంతమందికి వైద్యం అందించారో రికార్డులో పొందుపరచాలని ఎం ఎల్ హెచ్ పి కి సూచించారు. ఈ క్రమంలో ఎవరైనా విధుల పట్ల నిర్లక్ష్యం వాయిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. అదేవిధంగా ల్యాబ్ కు సంబంధించి.. ప్రతి రోజు ఎన్ని రక్త పరీక్షలు నమోదు చేస్తున్నారో తెలియజేయాలంటూ సిబ్బంది ని ఆదేశించారు. ముఖ్యంగా సిబ్బంది సమయపాలన పాటించాలంటూ ఆరా తీశారు. మరియు దవాఖానకి సంబంధించి నీళ్లు, విద్యుత్ అనేవి ప్రధానమైనవి కాబట్టి వాటిపైన ప్రత్యేక దృష్టి సారించాలని వైద్యులకు సూచించారు. సక్రమంగా ఉండే విధంగా తగు చర్యలు చేపట్టాలని ఎంపీడీవో జర్నప్పకు సూచించారు. ఈ సందర్భంగా పాలు అంశాల పైన కలెక్టర్ ప్రశ్నలు సంధించగా, సరైన సమాధానం ఇవ్వకపోవడంతో ఎంపిడిఓ జర్నప్ప పైన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో మండల కేంద్రంలో ఏవైనా పురాతన భవనాలు గాని ఇతరాత్ర నిరుపయోగంగా ఉన్న భవనాలను తొలగించాలని ఎంపిడిఓ కు ఆదేశించారు.

## మరకత కార్యసిద్ధి పంచముఖ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్న చిన జీయర్ స్వామి

శంకర్ పల్లి నవంబర్ 08(ప్రజాక్షేత్రం):

శంకర్పల్లి మున్సిపల్ పరిధి పదవ వార్డు సింగపురంలో నూతనంగా నిర్మించిన మరకత కార్యసిద్ధి పంచముఖ ఆంజనేయ స్వామి వారి శిఖరాధ్వజ విగ్రహ నాభిశీల (బొడ్రాయి) ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమంలో శుక్రవారం త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన జీయర్ స్వామి పాల్గొన్నారు. ఉదయం వేద పారాయణం గోపూజతో కార్యక్రమం ప్రారంభం అయ్యింది. ఆవాహిత దేవత పూజలు, అదివాసాంగ హోమాలు ఆవాహిత దేవత హోమాలు, మూల మంత్ర అనుష్టానములు చతుర్వేద పారాయణములు ఘనంగా జరిగాయి. 10 గంటలకు సామూహికంగా అజరిత సహస్రనామ కుంకుమార్చన మహా మంగళహారతి జరిగాయి. అనంతరం బొడ్డు పద్మమ్మ పాపిరెడ్డి దంపతులచే అన్నదాన కార్యక్రమం జరిగింది.




సాయంత్రం నాలుగు గంటలకు బ్రహ్మశ్రీ బాచంపల్లి సంతోష్ కుమార్ శాస్త్రి జై ప్రవచనం జరిగింది. పరమహంస పరివ్రాజకులు త్రిదండి చిన్న జీయర్ స్వామి వారి ఆగమనం విష్ణు సహస్రనామ పారాయణం స్వామివారి ఆశీరానుగ్రహ భాషను జరిగాయి. సాయంత్రం 6 గంటలకు ఆ వాహిత దేవత ప్రదోషకాల పూజలు స్వామివారికి ధ్యాన దివాసములు చతుర్వేద స్వస్తి రాజోపచార పూజలు జరిగాయి. రాత్రి భక్త బృందంచే భజన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు లావణ్య శ్రీనివాస్ రెడ్డి, సంతోష్ రాథోడ్, మాజీ జెడ్పిటిసి కళావతి, మాజీ సర్పంచులు మాణిక్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, విట్టలయ్య, లచ్చయ్య, ఎల్ మాణిక్య రెడ్డి ప్రజలు పాల్గొన్నారు.

# బీర్ తాగే అలవాటు ఉంటే వెంటనే మానేయండి

ఇంటర్నెట్ డెస్క్(ప్రజాక్షేత్రం):

బీర్ తాగితే ఎంతటి అలసట కూడా చిటికెలో మాయమై రిలాక్స్ అయిపోతామని కొందరు అంటారు. నలుగురు ఫ్రెండ్స్ ఒకచోట కలిస్తే మందు పార్టీ, బీర్ తప్పదని సాకులు చెబుతుంటారు. కానీ బీర్ తాగే అలవాటున్న వారు వెంటనే దాన్ని మానేయాలని నిపుణులు హెచ్చరిస్తున్నారు. లేకపోతే భవిష్యత్తులో పెను ప్రమాదం తప్పదని స్పష్టం చేస్తున్నారు. రెగ్యులర్‌గా బీర్ తాగితే కలిగే ప్రమాదాలు ఏవంటే..బీర్ తాగే వారిలో మెదడు సామర్థ్యం, జ్ఞాపశక్తి తగ్గుతాయి. బీర్‌లోని ఆల్కహాల్ న్యూరోట్రాన్స్‌మిటర్ల పనితీరుకు అడ్డంకిగా మారడమే ఇందుకు కారణం. బీర్ మానేస్తే నాడీ కణాలు పూర్వపు సామర్థ్యాలను తిరిగిపొందుతాయి. మెదడు సామర్థ్యం పెరుగుతుంది. పరిస్థితులకు వేగంగా స్పందించగలుగుతారు.ఆల్కహాల్ డిప్రెషన్ కలగజేస్తుంది. సహజసిద్ధ భావోద్వేగ సమతౌల్యాన్ని దెబ్బతీస్తుంది. సెరటోనిన్, డోపమైన్ మధ్య నియంత్రణను పట్టాలు తప్పేలా చేస్తుంది. చివరకు భావోద్వేగాలపై నియంత్రణ తగ్గి ఆందోళన, ఒత్తిడి పెరిగిపోతాయి. బీర్ మానేస్తే శరీరం సులువుగా పూర్వస్థితికి చేరుకుంటుంది. బీర్‌లోని ఆల్కహాల్ కారణంగా మెదడులో ఆక్సిడేటివ్ స్ట్రెస్ పెరుగుతుంది. దీంతో, మెదడు కణాలు దెబ్బతింటాయి. ఇది మెదడు సామర్థ్యం శాశ్వతంగా తగ్గేలా చేస్తుంది. ఫలితంగా ఆల్జైమర్స్ వంటి న్యూరోడీజెనరేటివ్ వ్యాధుల బారిన పడతారు. ఈ సమస్యల నుంచి తప్పించుకునేందుకు బీర్ తాగకపోవడమే తరుణోపాయం తార్కిక శక్తికి, క్షణికావేశాలపై నియంత్రణకు మెదడులోని ప్రీఫ్రొంటల్ భాగం కీలకం. ఆల్కహాల్ కారణంగా ఈ భాగంపై ప్రతికూల ప్రభావం పడుతుంది. దీంతో, సరైన నిర్ణయాలు తీసుకునే శక్తి తగ్గుతుంది. క్షిణావేశాలు పెరిగి ఊహించని సమస్యలకు దారితీస్తాయి. అయితే, బీర్ మానేయగానే ప్రీఫ్రొంటల్ కార్టెక్స్ మళ్లీ పూర్తి సామర్థ్యంతో పనిచేయడం ప్రారంభిస్తుంది. ఆల్కహాల్‌తో రిలాక్స్ అయిన భావన కలిగినప్పటికీ దీంతో నిద్రకు దూరమవుతారు. ముఖ్యంగా నిద్రకు సంబంధించి రెమ్ స్లీప్ స్థితిని ఆల్కహాల్ అమితంగా ప్రభావితం చేస్తుంది. దీంతో, మరుసటి రోజు అలసట, చికాకు పెరుగుతాయి. తరచూ బీర్ తాగే వారిలో లివర్, గుండె సంబంధిత సమస్యలతో పాటు క్యాన్సర్ వంటి రోగాలు వచ్చే అవకాశాలు మెండుగా ఉన్నాయి. ఈ అలవాటు మానేస్తే




కాలేయంపై ఒత్తిడి తగ్గి క్రమంగా కోలుకుంటుంది. సిర్రోసిస్ వంటి వ్యాధులు వచ్చే అవకాశాలు గణనీయంగా తగ్గుతాయి. బీపీ నియంత్రణలో ఉండి గుండె కూడా సక్రమంగా పనిచేస్తుంది. ఆల్కహాల్ కారణంగా డీహైడ్రేషన్ బారినపడతారు. ఫలితంగా చర్మం పొడిబారి కాంతి, నిగారింపు కోల్పోతుంది. ముఖం కూడా ఉబ్బినట్టుగా మారుతుంది. చివరకు అకాల వృద్ధాప్యం వచ్చి పడుతుంది. ఆల్కహాల్‌తో రోగ నిరోధక శక్తి కూడా బలహీనమై రోగాలు చుట్టుముట్టే ప్రమాదాలు పెరుగుతాయి. బీర్ తాగడం మానేస్తే రోగనిరోధక శక్తి పూర్వస్థితిని సంతరించుకుని ఇన్ఫెక్షన్ల నుంచి పూర్తి రక్షణ లభిస్తుంది.

## మైనార్టీ పాఠశాలను అకస్మాత్తుగా తనిఖీ




ఆర్మూర్ నవంబర్:08(ప్రజాక్షేత్రం):

నిజామాబాద్ జిల్లా ఆలూర్ మండలం లో ఉన్న మైనార్టీ స్కూల్ నీ అకస్మాత్తుగా ఆలూర్ మండల తహసిల్దార్ రమేష్ శుక్రవారం తనిఖీ చేశారు.అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ హాస్టల్ వసతులు అలాగే భోజన సదుపాయాలు ఎలా ఉన్నాయి అని అడిగి తెలుసుకున్నారు. దీనిలో భాగంగా మైనార్టీ ప్రిన్సిపాల్ యోగేష్,ఎమ్మార్వో ఆఫీస్ సిబ్బంది ఉన్నారు.

## జిన్నారం మండల ప్రజలకు నూతన బస్సు సర్వీస్ ఏర్పాటు జిన్నారం తాజా మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్




సంగారెడ్డి జిల్లా నవంబర్ 8 ప్రజాక్షేత్రం

సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలంలో సికింద్రాబాద్ జిన్నారం శివనగర్. బస్సు ఏర్పాటుకు కృషిచేసిన జిన్నారం తాజా మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్ గారికి మండలంలోని వావిలాల లక్ష్మీ గూడెం జిన్నారం ఓట్ల దాది గూడెం సోలక్ పల్లి రాళ్లకత్వ శివనగర్ గ్రామల ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కొత్తగా ఏర్పాటు చేసిన బస్సును వావిలాల జిన్నారం గ్రామంలో పూలమాలలు వేసి కొబ్బరికాయలు కొట్టి పూజలు నిర్వహించరు. గత కొన్ని రోజులుగా బస్సు సౌకర్యం లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఏర్పడి గ్రామాలకు పట్టణాలకు వెళ్లలేకుండా ఇబ్బంది పడుతున్నారని తెలుసుకున్న మాజీ ఎంపీపీ జీడిమెట్ల డిపో అధికారులతో మాట్లాడి నూతనంగా 3 బస్సులను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ బస్సు ఉదయం మధ్యాహ్నం సాయంత్రం వేళల్లో మూడు ట్రిప్పులు సికింద్రాబాద్ జిన్నారం శివనగర్ రూట్లల్లో తిరుగుతుందని తెలిపారు ప్రజలకు ఇలాంటి సౌకర్యం లేకుండా తన దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను పరిష్కరిస్తూ జిన్నారం మండలంలో ప్రతి గ్రామం అభివృద్ధి పథంలో తీసుకెళ్లడానికి తన వంతు కృషి ఎల్లవేళలా ఉంటుందని తెలిపారుఈ కార్యక్రమంలో వావిలాల జిన్నారం గ్రామ నాయకులు మాజీ సర్పంచ్ మాజీ వార్డు సభ్యులు యువజన కాంగ్రెస్ నాయకులు గ్రామ ప్రజలు యువకులు తదితరులు పాల్గొన్నారు

## ప్రాణాలర్పించిన అమరవీరులకు విప్లవ జోహార్

- మండల కార్యదర్శి దుడ్డు గంగాధర్




మాక్లూర్ (నవంబర్ 8) ప్రజాక్షేత్రం

నిజామాబాద్ జిల్లా మాక్లూర్ మండలం అమరవీరుల వర్ధంతి సభలను నవంబర్ 1 నుండి 9 వరకు జరపాలని సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీ పిలుపులో భాగంగా శుక్రవారం మాణిక్ బండర్( చెక్క)వద్ద అమర వీరుల సభ నిర్వహించారు.ఈ సభకు మండల నాయకులు శివరాజు అధ్య క్షత వహించక సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ మండల కార్యదర్శి దుడ్డు గంగాధర్ హాజరై మాట్లాడుతూ....పీడిత ప్రజల విముక్తి కోసం సమాజ మార్పు కోసం పోరాడి అమరులైనవీరులు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచి పోతారని అన్నారు.భూమి కోసం భుక్తి కోసం ఈ దేశ విముక్తి కోసం జరిగిన భారత విప్లవోద్యమంలో అనైక మంది అగ్రశ్రేణి నాయకులు అమ రులయ్యారని అన్నారు.ముఖ్యంగా ఆంధ్ర రాష్ట్రంలో వ్యవసాయక విప్లవ వోద్యమ నిర్మాణానికి పూనుకున్నారు.సరిగ్గా ఈ కాలంలోనే 1968 నవంబ ర్ 4న కామ్రేడ్ మావో ఆలోచన విదనాల వెలుగులో శ్రీకాకుళ గిరిజన రైతంగ సాయుధ పోరాటం ప్రారంభం మైందని అన్నారు. ఈ పోరాటం లో పాటుగా గోదావరి లోయలో విప్లవవోద్యమ నిర్మాణానికి కృషి ప్రారంభ మైంది ఉన్నారు.సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ గత 50 సంవత్సరాల నుండి అనేక పోరాటాలు చేసి లక్షలా ఎకరాల పోడు భూములు సాధించి గిరిజను లకు పేద ప్రజలు కు పంచిపెట్టిందని అన్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలనుపైరాజీలేని పోరాటాలతో ప్రతిఘ టించాలి.సుదీర్ఘ కాలంగా కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి రూపొందించిన ప్రతి ఘటన పోరాటంలో నూతన ప్రజాస్వామ్య విప్లవంవర్ధిల్లాలని పోరాటంలో ప్రజలందరూ భాగస్వామం కావాలని ఈ సందర్భంలో అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అబ్బయ్య,రవి,సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ సభ్యత్వ నమోదును విజయవంతం చేయాలి : ఆర్మూర్ ఎమ్మెల్యే

ఆర్మూర్ నవంబర్ 08 (ప్రజాక్షేత్రం):



ఆర్మూర్ మండలం అంకాపూర్ గ్రామంలో ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి స్వగృహంలో బీజేపీ క్రియాశీల సభ్యత్వాన్ని శుక్రవారం తీసుకున్నారు. అదే విధంగా బీజేపీ రాష్ట్ర కార్యదర్శి పల్లె గంగారెడ్డి కూడా బిజెపి క్రియా శీల సభ్యత్వాన్ని తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకే ష్ రెడ్డి మాట్లాడుతూ బీజేపీ బలోపేతానికి ప్రతి కార్యకర్త సభ్యత్వం నమోదు లో చురుకుగా పాల్గొని బీజేపీ సభ్యత్వ నమోదును విజయవంతం చేయాల న్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి, క్రియాశీల సభ్యత్వం నమోదు ఇంఛార్జి కలిగొట్ల గంగాధర్, బీజేపీ కార్యదర్శి చిన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం నిర్లక్ష్యంతోనే రైతులు తమ పంటను దళారీలకు తక్కువ రేటుకు అమ్ముకుంటున్నారు

- తెలంగాణ రైతు రక్షణ సమితి మెదక్ జిల్లా గౌరవ అధ్యక్షులు అక్క మొల్ల మైసయ్య యాదవ్

మెదక్. జిల్లా నర్సాపూర్ నియోజవర్గంనవంబర్, 08 ప్రజాక్షేత్రం

తెలంగాణ రాష్ట్రంలో వరి ప్రభుత్వం నిర్లక్ష్యంతోనే ప్రైవేటు దళారీ లకు అమ్మే పరిస్థితి రైతులకు ఏర్పడింది అని అక్క మొల్ల మైస య్య తెలంగాణ రైతు రక్షణ సమితి మెదక్ జిల్లా గౌరవ ప్రభుత్వ ంపై ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో వరి కొను గోలు కేంద్రలు చాలా ఆలస్యంగా ప్రారంభిస్తున్నప్పటికీ కూడా జిల్లాలో వరి ఐకెపి సెంటర్లలో కొనకపోవడం రైతులని నష్టపరి చినట్టే అని మైసయ్య యాదవ్ అన్నారు.తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని అధికారంలోకి వచ్చాక చెప్పడం వరకే జరిగింది నిజంగా గత 11 నెలల్లో ఈ ప్రభుత్వం రైతులకు మేలు చేసింది ఏమీ లేదు రైతు రుణమాఫీ ఇస్తామని చెప్పింది సగం మందికి మాఫీ అయ్యింది రైతు భరోసా గత యాసంగి పంటకు గత ప్రభుత్వం లాగానే ఎకరాకు5000 కాడికి ఫిబ్రవరి మార్చి వరకు డబ్బులు ఖాతాలో వేసింది ఈ వానకాలం పంటకు పంట వేసిన నుంచి కోత చివరి వరకు కూడా రైతు భరోసా ఇవ్వ కపోవడం రైతుల్లో వరి పంటలకు పెట్టుబడి సహాయం అప్పులు చేసి వడ్డీలతో రైతులు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు అయినా ప్రభుత్వం వర్ష కాలం పంట రైతు భరోసా ఇవ్వలేదు కనీసం ప్రభుత్వం రైతులకు పండించిన ధాన్యం అయినా సరైన సమ యంలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులు దలారులకు అమ్ముకోకుండా వడ్లను ప్రభుత్వమే కొనుగోలు చేసి ఉంటే రైతు లకు కొంత మేలు చేసినట్టు అయ్యేది అది కూడా ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లనే రైతులు వడ్డీలు కట్టలేక దళరీలకు అమ్ముకొనే పరిస్థితి ఏర్పడింది దీని వల్ల రైతులు నష్టపో తున్నారు ప్రభుత్వం ప్రకటించిన రేటుకు ప్రైవేటు దళరులు కొనకపోవడం తక్కువ ధరలకు ప్రైవేటు దళా రులు విక్రయించడంతో రైతులు మరింత



నష్టం పోయే అవకా శాలు ఉన్నాయి కాబట్టి ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే జిల్లాలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభమై 15 రోజులు గాడిసిపోయిన ధాన్యాన్ని తీసుకోకపోవడం రైతుల కు చాలా బాధాకరమని మైసయ్యయాదవ్ అన్నారు ఇప్పటికైనా తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రాష్ట్రంలో అధికారులకు ఆదేశాలు ఇచ్చి కొనుగోలు కేంద్రాలకు వచ్చిన వడ్లన్నీ గింజపోకుండా రైతులకు సన్నవ డ్లకు దొడ్డువడ్లకు 500 బోనస్ తో సహా మద్దతు ధర చెల్లించి ఇప్పటికైనా రైతులను ఆదుకోవాలని తెలంగాణ రైతు రక్షణ సమితి గౌరవ అధ్యక్షులు అక్క మొల్ల మైసయ్య యాదవ్ రైతుల పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు రైతులు రోళ్లపై కొచ్చి ధర్నాలు చేస్తున్నారని అలాంటి పరిస్థితి రైతులకు ప్రభుత్వం చేయవద్దని ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలే నెరవేర్చాలని కొత్తగా హామీలు ఏమి అడగట్లేమని ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని రాష్ట్ర రైతుల పక్షాన జిల్లా రైతుల పక్షాన మా సంఘం పక్షాన ప్రభుత్వాన్ని మైసయ్య యాదవ్ డిమాండ్ చేశారు

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

- ఏడుపాయల వనదుర్గ మాత ఆలయంలో కుంకుమ అర్చన పూజ



నర్సాపూర్ నియోజకవర్గ నవంబర్ 8 (ప్రజాక్షేత్రం)

నర్సాపూర్ నియోజవర్గం కొల్చారం మండలం లో ఏడుపాయల వన దుర్గ భవ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన సందర్భంగా ప్రఖ్యాత ఏడుపాయల వన దుర్గ మాత ఆలయంలో కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగుల మల్లేశం గౌడ్ ఆధ్వర్యంలో కుంకుమార్చన పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగింది అనంతరం ఆలయ ప్రాంగణంలో ఉన్న భక్తులకు మరియు అక్కడున్న ప్రజలకు స్వీట్లు మరియు పండ్లు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగుల గారి మల్లేశం గౌడ్. కొల్చారం మండల గౌడ సంఘం అధ్యక్షులు నాయిని వెంకట్ గౌడ్ గజినీ మైనార్టీ సెల్ మండల ప్రెసిడెంట్ సయ్యద్ అక్రం. జిల్లా సేవాదళ్ నాయకులు రావ మహేందర్ రెడ్డి. కొల్చారం మండలం ముదిరాజ్ సంఘం అధ్యక్షులు గడ్డమీది నర్సింలు. యూత్ కాంగ్రెస్ మండల నాయకులు బి సత్యనారాయణ. యూత్ కాంగ్రెస్ మండల్ కార్యదర్శి తోశ్య నవీన్. అప్పాజీపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు ఫాహాజ్. రాంపూర్ గ్రామ శాఖ అధ్యక్షులు జంగిటి నాగరాజు. పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు రేవంత్ రెడ్డి అభిమానులు పాల్గొన్నారు

## ఘనంగా సీఎం జన్మదిన వేడుకలు.



పెద్దేముల్ నవంబర్ 8(ప్రజాక్షేత్రం):



పెద్దేముల్ మండల కేంద్రంతో, మంబాపూర్ గ్రామంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టీపీసీసీ రాష్ట్ర మైనార్టీ కన్వీనర్ రియాజ్ మాట్లాడుతూ.. రాష్ట్ర అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి అహర్నిశలు కష్టపడుతూ అన్ని వ్యవస్థలను సమన్వయం చేసుకుంటూ ముందుకు నడిపిస్తున్నారని కొనియాడారు. అదేవిధంగా ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలన్నిటిని సకాలంలో నెరవేర్చి మాట నిలబెట్టుకున్న డైనమిక్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని ఆయన అన్నారు. ఈ సందర్భంగా కేక్ కటింగ్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు ఎల్లారెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షుడు డివై నర్సింలు, ఆనంద చారి, గోపాలకృష్ణ, విద్యాసాగర్, ఏఎంసి మాజీ చైర్మన్ పడగళ్ల బుజ్జమ్మ, పార్టీ కార్యకర్తలు నర్సింలు గౌడ్, కోళ్ల గోపాల్, సాయిబాబా, షబ్బీర్, సంజీవ్, మైపూస్, హర్షవర్ధన్ రెడ్డి, ప్రకాశం, కిరణ్ , యాదయ్య తదితరులు పాల్గొన్నారు.


## సూర్య భగవాన్ దేవాలయం నిర్మాణానికి శంకుస్థాపన

- ఛట్ పూజ ఉపవాస విరమణ కార్యక్రమంలో పాల్గొన్న పృథ్వీరాజ్.

సంగారెడ్డి జిల్లా నవంబర్ 8 (ప్రజాక్షేత్రం)

సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు సాకి చెరువు వద్ద సూర్య భగవాన్ దేవాలయం నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి గారితో పాటు యువ నాయకుడు మాదిరి ప్రిథ్వీరాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఛట్ పూజ ఉపవాస విరమణ కార్యక్రమాన్ని నిర్వహించి, సూర్య భగవానుడి ఆలయ నిర్మాణాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో మాదిరి





ప్రిథ్వీరాజ్ మాట్లాడుతూ, ఉత్తర భారతీయుల ఆరాధ్య దైవమైన సూర్య భగవానుడికి ఈ ఆలయం నిర్మించడం ఎంతో ప్రాముఖ్యత కలిగి ఉందని, పటాన్‌చెరు ప్రాంతం భిన్నత్వంలో ఏకత్వానికి ఒక నిదర్శనమని, ఇక్కడ నివసించే ఉత్తర భారతీయుల సంక్షేమం కోసం పటిష్ఠ చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. సూర్య భగవానుడిని ఆరాధించే ఛట్ పూజతో సూర్య దేవాలయం అవసరం స్పష్టమవుతుందని, భవిష్యత్తులో మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు చేపడతామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ , మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్ , శ్రీధర్ చారి , గూడెం విక్రం రెడ్డి , సందీప్ షా జై కిషన్ , సంజయ్ , స్థానిక ప్రజాప్రతినిధులు మరియు అనేక మంది ఉత్తర భారతీయులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## రేపే అంబేద్కర్ యూనివర్సిటీ ఎంబీఏ ఎంట్రెన్స్ టెస్ట్.. స్పాట్ రిజిస్ట్రేషన్ కొరకు చాన్స్


హైదరాబాద్ నవంబర్ 08 (ప్రజాక్షేత్రం):

బీఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం ఎంబీఏ ఎంట్రెన్స్ పరీక్ష శనివారం నిర్వహించనున్నారు. కాగా ఇప్పటివరకు ఆన్‌లైన్ లో దరఖాస్తు చేసుకోని విద్యార్థులు హైదరాబాద్ లోని విశ్వవిద్యాలయ ప్రధాన కార్యాలయంలో స్పాట్ రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు అవకాశం కల్పించినట్లు అధికారులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. తద్వారా నేరుగా పరీక్ష రాయొచ్చని స్పష్టంచేశారు. అభ్యర్థులు తప్పనిసరిగా అవసరమైన రిజిస్ట్రేషన్ ఫీజు, ఆధార్ కార్డ్ తో పాటు రెండు ఫొటోలు తీసుకొని రావాలని సూచించారు. ఎంట్రన్స్ పరీక్ష




శనివారం మధ్యాహ్నం 2:30 నుంచి 4 గంటల వరకు విశ్వవిద్యాలయ ప్రధాన కార్యాలయంలో నిర్వహిస్తారని పేర్కొన్నారు.
ఐ-సెట్ 2024 లో అర్హత సాధించిన అభ్యర్థులు నేరుగా ఎంబీఏ కోర్సుల్లో అడ్మిషన్స్ పొందొ చ్చని వెల్లడించారు. మరిన్ని వివరాల కోసం విశ్వవిద్యా లయ పోర్టల్‌ను %www.braouonline.in% లేదా వెబ్‌సైట్ %www.braou.ac.in% సంప్రదించొచ్చని సూచించారు.

## పి ఆర్ ఆర్ స్టేడియంలో కీర్తిశేషులు పట్నం రాజేందర్ రెడ్డి జయంతి




**షాబాద్ నవంబర్ 08 (ప్రజాక్షేత్రం):**

షాబాద్ లోని పి ఆర్ ఆర్ స్టేడియంలో కీర్తిశేషులు పట్నం రాజేందర్ రెడ్డి జయంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి, కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి, సీనియర్ బీఆర్ఎస్ నాయకుడు పట్టోళ్ల కార్తీక్ రెడ్డి, మాజీ జెడ్పిటిసిలు పట్నం అవినాష్ రెడ్డి, మహేందర్ రెడ్డి, సహకార సంఘం చైర్మన్ చల్లా శేఖర్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు నర్సింగ్ రావు ఈ కార్యక్రమంలో మండల నాయకులు మన్మరి గ్రామ సీనియర్ బి ఆర్ ఎస్ నాయకులు పుల్లన్న గారి శ్రీనివాస్ రెడ్డి,రాం రెడ్డి,విశ్వం, నరసింహ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకటయ్య, బోధంపహాడ్ ఎంపీటీసీ రాంచంద్రయ్య, సహకార సంగం చైర్మన్ శేఖర్ రెడ్డి,ఇమ్రాన్, ముక్రమ్ ఖాన్,కావలి యాదయ్య కావాలి మల్లేష్, జి రాములు వెంకటేష్ గౌడ్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను ఆకస్మికంగా తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ అంకిత్



**భీంగల్ నవంబర్:08( ప్రజాక్షేత్రం):**

భీంగల్ మండలంలోని బడా భీంగల్,చేంగల్ గ్రామాలలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ప్రక్రియను జిల్లా అదనపు కలెక్టర్ అంకిత్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.సర్వే తీరు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. సర్వేలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని సంబంధిత ఎన్యుమరేటర్లను అడిగి తెలుసుకున్నారు.సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు ప్రజలు సహకరించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి సంతోష్ కుమార్, మండల రెవిన్యూ అధికారి,సంబంధిత సూపర్వైజర్లు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## నెలరోజులపాటు దారి మళ్లింపు





**మాక్లూర్ నవంబర్ 8 (ప్రజాక్షేత్రం )**

రైల్వే ఓవర్ బ్రిడ్జి పనులను వేగవంతం చేయనున్న నేపథ్యంలో మాక్లూర్ మండలం అడవి మామిడిపల్లి వద్ద రోడ్డును నవంబర్ 10 నుంచి డిసెంబర్ 10వ తేదీ వరకు మూసివేయనున్నారు. ట్రాఫిక్ మళ్లింపు అమలులోకి వస్తుందని, వాహనదారులు సహకరించాలని ట్రాఫిక్ ఏసీపీ నారాయణ శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. నిజామాబాద్ నగరం నుంచి ఆర్మూర్ వైపు వెళ్లే వాహనాలు డిచ్ పల్లి నేషనల్ హైవే 44 మీదుగా ఆర్మూర్ కు చేరుకోవాలని, అలాగే ఆర్మూర్ నుంచి నిజామాబాద్ వైపు వచ్చే వాహనాలు ఇదే రూట్ లో చేరుకోవాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఆర్మూర్ వైపు వెళ్లే ఆర్టీసీ బస్సులు చిన్నాపూర్, కల్లెడి, ఆలూర్ మీదుగా ఆర్మూర్ చేరుకోవాల్సి ఉంటుందని, ఆర్మూర్ నుంచి నిజామాబాద్ వైపు వచ్చే బస్సులు ఇదే రూట్ లో జిల్లా కేంద్రానికి చేరుకుంటాయన్నారు. ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

## శ్రీ నింబాద్రి లక్ష్మి నృసింహాస్వామి బ్రహ్మోత్సవాలు





**భీంగల్ నవంబర్:08(ప్రజాక్షేత్రం):**

భీంగల్ మండలంలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ నింబాద్రి లక్ష్మీ నృసింహాస్వామి ఆలయంలో శుక్రవారం ప్రొద్దున సూర్యోదయానికి పూర్వమే స్వామి వారికి స్వస్తి పుణ్యావాచనము, దీపారాధన, రక్షాబంధనము, మృత్సంగ్రహణము, గరుడపటాధివాసము గర్భాలయంలో ఆ తరువాత శ్రీవారి కల్యాణ మండపంలో అంకురార్పణము, ధ్వజారోహణ కార్యక్రమాలు ఇవి ఉత్సవంలో మొదటి రోజు భాగంగా ఈ కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని ఆలయ వంశపారంపర్య ధర్మకర్త నంబి పార్థసారథి, విజయ సారధిలో తెలిపారు.

# 20 రోజుల్లో మూడు ఆపరేషన్‌లు..

- ప్రాణాపాయ స్థితిలో మహిళ
- హాస్పిటల్ ఎదుట కుటుంబ సభ్యుల ఆందోళన
- రంగం లోకి దిగిన వైద్య అధికారుల బృందం

**మంచిర్యాల నవంబర్ 08 (ప్రజాక్షేత్రం):**




20 రోజుల్లో మూడు ఆపరేషన్ లు చేయడంతో మహిళ ప్రాణ పాయ స్థితిలోకి చేరింది. గమనించిన వైద్యులు హైదరాబాద్ కు రిఫర్ చేయడంతో హాస్పిటల్ ఎదుట కుటుంబ సభ్యులు గురువారం అర్ధరాత్రి ఆందోళనకు దిగారు.కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం మంచిర్యాల జిల్లా బెల్లంపల్లికి చెందిన శివిని ఆమని 42 కు కడుపు నొప్పి రావడం తో భర్త మంచిర్యాల జిల్లా కేంద్రంలోని టచ్ హాస్పిటల్ లో అక్టోబర్ 15న తీసుకోచ్చారు. పరీక్షించిన వైద్యులు కడుపులో గడ్డలు ఉన్నాయని సర్జరీ చేయాలనీ తెలిపారు.కుటుంబ సభ్యుల అంగీకారం తో పేషెంట్ ను హాస్పిటల్ లో అడ్మిట్ చేసుకొని సర్జరీ చేసిన గడ్డలు తొలగించిన రెండు రోజుల తరువాత,కడుపులో పేగులకు ఇన్ఫెక్షన్ అయిందని మరొక సర్జరీ చేసినట్లు ఆమని భర్త పేర్కొన్నారు.మరో రెండు రోజుల అనంతరం కడుపులో చీము వచ్చిందని మరో సర్జరీ చేయాల్సి ఉందని వరుసగా మూడు సర్జరీ లు చేశరని. మూడు సర్జరీ ల అనంతరం కోలుకున్నా ఆమని కి ఉన్నట్టుండి కిడ్నీ లు ఫైల్ అయ్యాయని దయాలసిస్ చేయాల్సి ఉందని చెప్పి రెండు రోజులు దయాలసిస్ చేసి పరిస్థితి విషమంగా ఉంధని హైదరాబాద్ కు రిఫర్ చేశారంటు ఆమని భర్త ఆవేదన వ్యక్తం చేశాడు.25 రోజులుగా హాస్పిటల్ లో ఉంచుకొని మూడు సర్జరీ లు చేశారని, 10 లక్షల బిల్ అయిందని 4 లక్షలు అమౌంట్ కట్టినాము ఇంకా 6 లక్షలు కట్టాల్సి ఉంధని హాస్పిటల్ సిబ్బంది బిల్ కట్టి పేషెంట్ ను తీసుకెళ్లమంటున్నారని, నడుచుకుంటూ హాస్పిటల్ కు వచ్చిన నా భార్య ను ప్రాణాపాయ స్థితిలోకి తీసుకోచ్చి చేతులు దులుపుకోవాలి హాస్పిటల్ సిబ్బంది చూస్తున్నట్లు బాధితుడు వాపోయాడు. సమాచారం అందుకున్న జిల్లా వైద్య అధికారి శుక్రవారం ప్రత్యేక కమిటీ తో టచ్ హాస్పిటల్ లో ఉన్న రోగి పరిస్థితి, రోగి కి సంబంధించిన కె షీట్ వివరాలు సేకరిస్తున్నారు. మూడు రోజుల్లో విచారణ చెపట్టి వివరాలు తెలియజెస్తామని జిల్లా వైద్య అధికారి హరీష్ రాజ్ పేర్కొన్నారు.జరిగిన విషయం పై హాస్పిటల్ సిబ్బంది ని వివరణ కోరగ విచారణ కొనసాగుతుందని పూర్తి వివరాలు మాక్కూడా తెలియదని బదులు ఇచ్చారు.

## పి హెచ్ సిలో ముఖ్యమంత్రి ఫోటో ఏర్పాటు




ప్రజాక్షేత్రం

03 Nov 2024 - Page 3

ప్రభుత్వ ఆదేశాలు బేఖాతర్.

- ముఖ్యమంత్రి ఫోటో లేకుండా వైద్య సేవలు.
- మండిపడుతున్న స్థానికులు.

పెద్దేముల్ నవంబర్ 2(ప్రజాక్షేత్రం):

ప్రభుత్వ ఆదేశాలను బేఖాతర్ చేస్తూ ముఖ్యమంత్రి ఫోటో లేకుండా వైద్య సేవలు అందిస్తున్న పెద్దేముల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం. ఇదిలా ఉంటే.. రాష్ట్ర అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంతో కృషి చేస్తున్న ప్రభుత్వ కార్యాలయంలో సీఎం ఫోటో పెట్టాలనే నిబంధనలను పూర్తిగా విస్మరించారు వైద్యాధికారులు.దీంతో స్థానికులు తీవ్రంగా మండిపడు తున్నారు.కొత్త ప్రభుత్వం కొలువుదీరి నెలలు గడుస్తున్న, ఇప్పటివరకు మండల వైద్యాధికారి ఛాంబర్లో సీఎం ఫోటో పెట్టకపోవడం విడ్డూరం, ఇది ముఖ్య మంత్రికే అవమానం అంటూ అభిమానులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.వెంటనే ముఖ్యమంత్రి ఫోటోను ఆసుపత్రిలో పెట్టాలి, లేదంటే భారీ ఎత్తు న ఆసుపత్రి ముందు నిరసన చేపడతామని స్థానికులు మండిపడుతున్నారు. ... నకు పూర్తిగా విరుద్ధమని ఆక్షేపించారు.


**ప్రజాక్షేత్రం ఎఫెక్ట్**

**పెద్దేముల్ నవంబర్ 08(ప్రజాక్షేత్రం):**

పెద్దేముల్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో, రాష్ట్ర సీఎం రేవంత్‌రెడ్డి ఫోటోను శుక్రవారం ఏర్పాటు చేసినట్లు మండల వైద్యాధికారి డాక్టర్ బుచ్చిబాబు వెల్లడిం చారు.నవంబర్ రెండవ తారీకునాడు, ప్రజాక్షేత్రం దినపత్రికలో "ప్రభుత్వ ఆదేశాలు బేఖా తర్"అనే శీర్షికతో ప్రచురించిన కథనానికి.. మండల వైద్యాధికారులు స్పందించి సీఎం ఫోటో ను ఆసుపత్రి లోని వైద్యాధికారి చాంబర్లో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా స్థానిక నాయ కులు అభిమానులు సీఎం జన్మదినాన ఫోటో ఏర్పాటు చేయడం సంతోషంగా ఉంది అని అన్నారు.

## 18 ఏళ్లు పైబడిన వారు ఓటు హక్కును నమోదు చేసుకోవాలి

**నారాయణపేట పట్టణం నవంబర్ 8 (ప్రజాక్షేత్రం):**



యువతి యువకులు తమ ఓటు హక్కును నమోదు చేసు కోవాలని నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్ శుక్రవారం అన్నారు. జనవరి ఒకటి2025 నాటికి 18 ఏళ్లు పై పడ్డవారు శని, ఆదివారం చేపట్టే ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమంలో ఓటు హక్కు నమోదు చేసుకోవాలని సూచించారు. మార్పులు, చేర్పులు, సవరణలు చేయించుకోవాలని చెప్పారు. బూతు స్థాయి అధికారులు వారికి కేటాయించిన బూతులలో అందుబాటులో ఉంటారని అన్నారు.

# వారం రోజులుగా నీళ్లు బంద్..

- ఖాళీ బిందెలతో రోడ్డెక్కిన మహిళలు

**పెద్దపల్లి నవంబర్ 08 (ప్రజాక్షేత్రం):**



తెలంగాణలో తాగునీటి కోసం ఆడబిడ్డలు అష్టకష్టాలు పడుతున్నారు. ఏ పల్లెకు వెళ్లి పలకరించినా కడవల్లా కన్నీళ్లు కారుస్తున్నారు. మిషన్ భగీరథ నీళ్లు రాక, కరెంట్ లేక బిందెడు నీళ్ల కోసం మైళ్లదూరం నడిచి పోతున్నారు. తాజాగా పెద్దపల్లి జిల్లా యైటింక్లయిన్ కాలనీలో వారం రోజులుగా సింగరేణి నీళ్లు, మిషన్ భగీరథ నీళ్లు రావడం లేదని మహిళలు ఖాళీ బిందెలతో రోడ్డెక్కారు. నీళ్లు రాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామన్నారు. కార్మికేతర వాడలకు సింగరేణి నీళ్లు ఆపేయడం సరికాదని, యథావిధిగా నీళ్లు ఇవ్వాలని మహిళలు డిమాండ్ చేశారు. అధికారులు ఇప్పటికైనా స్పందంచి మంచినీళ్లు సరఫరా చేయాలని కోరుతున్నారు.

## మరోసారి అస్వస్థతకు గురైన గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థులు..

- హాస్పిటల్‌కు తరలింపు

**మంచిర్యాల నవంబర్ 08 (ప్రజాక్షేత్రం):**



రాష్ట్రంలోని గురుకులాలు రోగాలకు నిలయంగా మారాయి. పాలన పడకేయడంతో విద్యా కేంద్రాలుగా విలసిల్లాల్సిన గురుకుల పాఠశాలలు విద్యార్థుల మృతితో స్మశానాలుగా మారుతున్నాయి. వసతుల లేమితో గురుకులాలకు వెళ్లాలంటేనే పిల్లలు జంకుతున్నారు. పలు గురుకులాల్లో విద్యార్థులు హాస్టల్ వదిలి ఇంటిబాట పడుతున్నారు. తాజాగా మంచిర్యాలలోని గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థినికి మరోసారి వాంతులు కాగా, మరో విద్యార్థినికి కడుపు నొప్పితో బాధపడింది. గమనించిన సిబ్బంది హుటాహుటిన ప్రభుత్వ హాస్పిటల్‌కు తరలించి వైద్యం అందించారు. కాగా, జిల్లా కేంద్రంలోని సాయికుంటలో గల గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాలలో 12 మంది విద్యార్థినులు కొద్ది రోజుల క్రితం ఫుడ్ పాయిజన్‌తో అస్వస్థతకు గురైన విషయం తెలిసిందే. అయితే చికిత్స పొందుతున్న విద్యార్థులు ఇంకా పూర్తిగా కోలుకోకపోవడంతో బాలికల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## ఘనంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు



**శంకర్ పల్లి నవంబర్ 08 (ప్రజాక్షేత్రం):**

చేవెళ్ల నియోజక వర్గం, కొండకల్ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను చేవెళ్ల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అభ్యర్థి మోత్కుపల్లి మహిపాల్ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు, పార్టీ కార్యకర్తలు, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకుల మధ్య కేక్ కట్ చేసి, తమ ప్రియతమ నాయకుడు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత, ప్రజా పాలన తీసుకు రావడం కొరకు, కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు యొక్క, నియంత పాలన పైన, చెరగని ఆత్మవిశ్వాసంతో, పది సంవత్సరాల పాటు సుదీర్ఘ రాజకీయ విప్లవాన్ని నడిపించి, చిత్త శుద్ధితో పనిచేసిన నాయకుడిగా ప్రజల గుండెల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్నారని, చేవెళ్ల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మోత్కుపల్లి మహిపాల్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జనార్దన్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన వంద రోజులలోనే రైతుల రుణమాఫీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం, గృహ జ్యోతి పథకం ద్వారా ప్రజలకు ఉచిత విద్యుత్ వంటి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని, మానవ సామాజిక హక్కులను కాపాడటానికి సమగ్ర కుల గణన కార్యక్రమాన్ని చేపట్టారని దీనివల్ల ప్రజలకు చేరవలసిన ప్రభుత్వ పథకాలు ప్రతి ఇంటికి సులభతరంగా చేరతాయని మాజీ సర్పంచ్ లావణ్య కాశీనాథ్ గౌడ్ అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జనార్దన్ రెడ్డి, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రామలక్ష్మణ్, గ్రామ సర్పంచ్ లావణ్య కాశీనాథ్ గౌడ్, ఏఎంసి డైరెక్టర్ వడ్ల శ్రీహరి,యూత్ ప్రెసిడెంట్ వెంకట్ రాజ్, నాయకులు, యాదయ్య, ఉమాకాంత్, దేవేందర్ రెడ్డి, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు



**మాక్లూర్ నవంబర్ 8 (ప్రజాక్షేత్రం )**

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి,రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 55వ పుట్టినరోజు సందర్భంగా మాక్లూర్ మండల అధ్యక్షులు డాక్టర్ రవి ప్రకాష్ ఆధ్వర్యంలో శుక్రవారం కేజీబీవీ పాఠశాలలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించి విద్యార్థులకు పండ్ల పంపిణీ చేసి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. మండల అధ్యక్షులు మాట్లాడుతూ... రాష్ట్ర అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి అహర్నిశలు కష్టపడుతూ అన్ని వ్యవస్థలను సమన్వయం చేసుకుంటూ ముందుకు నడిపిస్తున్నారని కొనియాడారు. అదేవిధంగా ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలన్నిటిని సకాలంలో నెరవేర్చి మాట నిలబెట్టుకున్న డైనమిక్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మండల ముఖ్య నాయకులు గంగాధర్ గౌడ్ , ఏఎంసి డైరెక్టర్ వేంకటేశ్వర రావు, సొసైటీ చైర్మన్ బూరోల్ల అశోక్, మాజీ సొసైటీ చైర్మన్ దయాకర్ రావు, సీనియర్ నాయకులు జి. బి గోవర్ధన్, ప్రవీణ్, జలంధర్, శ్రీనివాస్ గౌడ్, సికిందర్ పాషా, విట్టల్, జఫార్, భరత్, ఖలీల్ పాషా, దేవన్న, స్వామి, జైల్ సింగ్, భాస్కర్, అలీమ్ చామంతు ల శ్రీనివాస్, ఇస్మాయిల్ పాల్గోన్నారు.